**మామిడి రైతులు సలహాలు తీసుకోవాలి**

సంగారెడ్డి,మామిడి సాగు చేసిన, సాగుచేసే రైతులు ఉద్యానశాఖ అధికారులు ఇచ్చే సూచనలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రస్తుతం మంచుతో పూత దెబ్బతినే అవకాశం ఉంటుంది. ఇలాంటి పరిస్థితుల్లో ముందస్తుగా సంరక్షణ చర్యలు చేపడితే దిగుబడి ఆశాజనకంగా ఉంటుందని తెలిపారు. రబీ పంటల బీమా కోసం ప్రీమియం చెల్లించడంలో జిల్లా అన్నదాతలు పెద్దగా స్పందించడం లేదు. ఇప్పటి వరకు ముందుకు వచ్చిన రైతుల సంఖ్య తక్కువగా ఉంది. గతంతో పోలిస్తే రుణాలు తీసుకోని రైతులు ఆసక్తి కనపరచలేదు. దేశ వ్యాప్తంగా కూడా రబీ పంటలు సాగు చేసి రుణాలు తీసుకోని రైతులు ప్రీమియం చెల్లించేందుకు ముందుకు రాని వారి సంఖ్య ఎక్కువగా ఉంది. రబీ కాలంలో జిల్లా వ్యాప్తంగా బోరు బావులు, బావులు, కాలువల కింద ప్రధానంగా వేరుసెనగ, వరి, మినుము, నువ్వులు, పొద్దు తిరుగుడు, పసుపు, వర్షాధారం కింద జొన్న, తదితర పంటలతో పాటు ప్రధానంగా పేరుకు రబీ అయినా వర్షాధారం కింద అన్ని పంటల కంటే ఎక్కువగా శనగ సాగు చేశారు.


# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 08 సంచిక :277 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: శనివారం 06-01-2024 | పేజీలు:4 వెల: 2.00


## రాహుల్..66 రోజులు..6,713కి..!



న్యూఢిల్లీ,లోక్ ఎన్నికలకు మరో మూడు నెలల సమయం మాత్రమే ఉండటంతో కాంగ్రెస్ పార్టీ జోరు పెరిగింది. అధికారంలోకి రావడమే లక్ష్యంగా పావులు కదుపుతోంది. ఇందులో భాగంగా అగ్రనేత రాహుల్ గాంధీ మరోసారి భారీ యాత్రకు శ్రీకారం చుడుతున్నారు. ఇప్పటికే ఆయన తమిళనాడులోని కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు భారత్ జోడో యాత్ర చేపట్టిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా దక్షిణ భారతదేశంతో మొదలుపెట్టి ఉత్తర భారతదేశం వరకు యాత్ర చేశారు. అలాగే ఈసారి తూర్పు భారత్ నుంచి పశ్చిమ భారత్ వరకు యాత్ర చేయనున్నారు. ఈశాన్య భారత్‌లోని మణిపూర్ నుంచి యాత్రను ప్రారంభించి పశ్చిమ భారత్‌లోని మహారాష్ట్ర వరకు యాత్ర చేయనున్నారు. దీనికి 'భారత్ జోడో న్యాయ యాత్ర' అని పేరు పెట్టారు. ఈ మేరకు ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు సమావేశమై పలు కీలక నిర్ణయాలను తీసుకున్నారు. రాహుల్ గాంధీ వివరాలను ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేశ్ వివరించారు. రాహుల్ గాంధీ రూట్ మ్యాప్ ను విడుదల చేశారు. అలాగే వచ్చే పార్లమెంటు ఎన్నికల కోసం మేనిఫెస్టో తయారీ కసరత్తు, సీట్ల సర్దుబాటు ప్రక్రియను ప్రారంభించామని తెలిపారు. జనవరి 14 నుంచి మార్చి 20వ తేదీ వరకు రాహుల్ గాంధీ 'భారత్ జోడో న్యాయ్ యాత్ర' చేపట్టనున్నారు. పార్టీ నేతలందరూ ఏకగ్రీవంగా ఈ పేరును నిర్ణయించారు. అలాగే ఈ యాత్రలో ఇండియా కూటమిలోని నేతలందరినీ ఎంపిక చేయాలని నిర్ణయించారు. యాత్రలో భాగంగా రాహుల్ గాంధీ మణిపూర్ రాజధాని ఇన్ఫాల్ నుంచి మహారాష్ట్ర రాజధాని ముంబయి వరకు 66 రోజుల యాత్ర చేస్తారు. మొత్తం 6,713 మేర ఈ యాత్ర ఉంటుంది. దాదాపు యాత్ర అంతా బస్సులోనే సాగుతుంది. పట్టణ ప్రాంతాల్లో రాహుల్ మాత్రం గాంధీ నడుస్తారు. రాజ్యాంగ పీఠికలో చేర్చిన సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం కోసం కాంగ్రెస్ పార్టీ ఏం చేయబోయేదీ రాహుల్ గాంధీ ఈ యాత్ర ద్వారా ప్రజలకు వివరించినట్లు ఆ పార్టీ ప్రకటించింది. జనవరి 14న భారత్ జోడో న్యాయ్ యాత్ర మణిపూర్ రాజధాని ఇంఫాల్‌లో ఉంది. అక్కడ 107 యాత్ర ఉంటుంది. ఆ తర్వాత నాగాలాండ్, అస్సాం, అరుణాచల్ ప్రదేశ్, మేఘాలయ, పశ్చిమ బెంగాల్, బీహార్, జార?ండ్, ఒడిశా, ఛత్తీస్ గఢ్, యూపీ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్, మహారాష్ట్ర వరకు మొత్తం 15 రాష్ట్రాల గుండా ఈ యాత్ర సుమారు 6,713 దూరం కొనసాగుతుంది. పట్టణ ప్రాంతాల్లో రాహుల్ గాంధీ రోజుకు 9-10 కిలోమీటర్ల దూరం పాదయాత్ర చేస్తారు. ఇందులో భాగంగా అక్కడక్కడ బహిరంగ సభలూ ఉంటాయి. వీటికి ఇండియా పార్టీలతో పాటు, ఆయా రాష్ట్రాల్లో ఇతర పార్టీలు, సామాజిక సంస్థలు, పౌర సమాజాలనూ ఆహ్వానిస్తున్నారు. మొత్తం 110 జిల్లాల్లో 100 లోక్ సభ, 337 అసెంబ్లీ స్థానాలను ఈ యాత్ర కవర్ చేస్తుంది. యాత్రకు సంబంధించి త్వరలో లోగో, నేపథ్య గీతం విడుదల చేస్తారు. జోడో యాత్ర ఎంత ప్రభావం చూపిందో భారత్ జోడో న్యాయ్ యాత్ర అంతే ప్రభావం చూపుతుందని కాంగ్రెస్ పార్టీ కూడా భావిస్తోంది.

## నిన్న ఒక్కరోజే 761 కొత్త కేసులు..12 మరణాలు

న్యూఢిల్లీ,దేశంలో వైరస్ కేసులు పెరుగుతూనే ఉన్నాయి. తాజాగా 24 గంటల వ్యవధిలో 761 కొత్త కేసులు బయటపడినట్లు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ (హెల్త్ మినిస్ట్రీ) శాఖ. నిన్న ఒక్కరోజే 838 మంది కోలుకున్నారు. దీంతో మొత్తం వైరస్ నుంచి కోలుకున్న వారి సంఖ్య 4,44,78,885కి చేరింది. ప్రస్తుతం దేశంలో 4,334 కేసులు యాక్టివ్‌గా ఉన్నాయి.

ఇక నిన్న ఒక్కరోజే 12 మరణాలు నమోదయ్యాయి. కేరళలో ఐదుగురు, కర్ణాటకలో నలుగురు, మహారాష్ట్రలో ఇద్దరు, ఉత్తరప్రదేశ్‌లో ఒకరు ప్రాణాలు కోల్పోయారు. దీంతో మహమ్మారి కారణంగా మరణించిన వారి సంఖ్య 5,33,385కి ఎగబాకింది.ప్రస్తుతం దేశంలో యాక్టివ్ కేసుల సంఖ్య 0.01 శాతంగా ఉన్న కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ. రికవరీ రేటు 98.81 శాతం, మరణాల రేటు 1.18 శాతంగా కనిపిస్తోంది. ఇక ఇప్పటి వరకు 220.67 కోట్లు (220,67,79,081) వైరస్ వ్యాక్సిన్ డోసులు పంపిణీ చేసినట్లు గుర్తించారు.మరోవైపు దేశంలో వైరస్‌లు కొత్త వేరియంట్ జేఎన్.1 (JN.1)



కేసులు పెరుగుతూనే ఉన్నాయి. ఈ తరహా కేసులు 12 రాష్ట్రాలకు పాకాయి. జనవరి 3వ తేదీ వరకూ దేశంలో జేఎన్.1 కేసులు 541కి పెరిగాయి. ఈ మేరకు సంబంధిత వర్గాలు గురువారం వెల్లడించాయి.

## రాష్ట్రంపై కమలం హైకమాండ్ లోనూ అయోమయం?



అమరావతి,ఆంధ్రప్రదేశ్ లో బీజేపీకి ఒక దారీ తెన్నూ కనిపించడం లేదు. గత నాలుగున్నరేళ్లుగా, ఆ మాటకొస్తే 2019 ఎన్నికలకు ముందు నుంచీ కూడా అంటే తెలుగుదేశం ఎన్డీయే నుంచి బయటకు వచ్చేసిన క్షణం నుంచీ కమలనాథులు రాష్ట్రంలో వైసీపీతోనూ, ఆ పార్టీ అధినేత జగన్ తోనూ బహిరంగంగానే రహస్య మైత్రి కొనసాగిస్తూ వస్తున్నారు. తెలుగుదేశం పార్టీని బలహీనం చేయడం అన్నది ఒక్కటే ఎజెండాగా ఆ పార్టీ రాష్ట్ర ప్రయోజనాలను బలి చేసి మరీ రాజకీయం చేసింది. 2019 ఎన్నికలలో ఏపీలో వైసీపీ అధికారంలోకి రావడానికి తన వంతు సహకారం అందించింది. కానీ జగన్ అధికారంలోకి వచ్చిన నాలుగున్నరేళ్లలో తన విధానాలతో, వ్యవహారశైలితో తన ప్రతిష్టనే కాకుండా, తనకు అండదండగా నిలిచిన బీజేపీ ప్రతిష్టనూ మంటగలిపింది. ఆ పరిశీలన ఒకింత ఆలస్యంగానైనా బీజేపీ అధిష్ఠానం గుర్తించింది. అయినా జగన్ తోనే రాష్ట్రంలో తన భవిష్యత్ అని.. భ్రమిస్తూ..జగన్ కు సహకారం అందిస్తూ వచ్చింది. అడ్డగోలు అప్పులకు అంతే అడ్డగోలుగా అనుమతులిస్తూ, కేంద్ర పథకాలకు జగన్ తన ఫొటోలు పెట్టుకుని సొంత వ్యవహారంగా బిల్డప్ ఇచ్చినా చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారు. ముఖ్యంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి కన్నాను తప్పించి సోము వీర్రాజుకు బాధ్యతలు కట్టబెట్టినప్పటి నుంచి రాష్ట్రంలో బీజేపీ, వైసీపీ వేరువేరు కాదన్న భావన వచ్చేలా ఆ రెండు పార్టీల బంధం పెనవేసుకుంది. ఆ సమయంలో బీజేపీ అధిష్ఠానం ఆంధ్రప్రదేశ్ లో బీజేపీ ఎందుకు ఎదగడం లేదు. ఏపీలో బీజేపీ అడుగు పెందుకు కదలడం లేదు? రాష్ట్రంలో బీజేపీ ప్రజలకు ఎందుకు దూరం అయ్యింది. ఏ వర్గమూ ఎందుకు ఆకట్టుకోలేక పోతోంది? దేశమంతా మోడీ.. మోడీ అంటున్నా.. ఏపీలో మాత్రం పార్టీనీ, మోడీనీ ఎందుకు ఛీ కొడుతున్నారు? అంటున్నా ఏపీలో మాత్రం, ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా, పార్టీ ఎందుకు పడకేసింది? ఎందుకు పార్టీలో ఏ ఇద్దరు నాయకుల మధ్య ఏకాభిప్రాయం లేకుండా పోయింది? రాష్ట్ర అధ్యక్షునిగా .. మీ సంజాయిషీ సమాధానం ఏమిటి? అని ప్రశ్నిస్తే అప్పటి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు ఆడ లేక మద్దెల ఓడన్న సామెతను గుర్తుకు తెచ్చేలా ఓ పొడుగాటి లేఖ రాశారు. ఆ లేఖలో తెలుగు దేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు తమను ఎదగ నీయడం లేదనీ, అడుగడుగునా అడ్డు పడుతున్నారనీ వాపోయారు. అప్పుడే కాదు.. ఇప్పుడు సోము వీర్రాజు పార్టీ స్థానంలో రాష్ట్ర సారథ్య బాధ్యతలు దగ్గుబాటి పురంధేశ్వరి చేపట్టిన తరువాత కూడా ఏపీలో బీజేపీ పరిస్థితి ఒక అడుగు ముందుకు రెండడుగులు వెనుకకు చందంగానే ఉంది.పార్టీ రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన జగన్ తరువాత పురంధేశ్వరి సర్కార్ పై విమర్శల దాడిని రోజుకూ ఉధృతం చేస్తూ, ఏపీ బీజేపీ వైఖరిలో స్పష్టమైన మార్పు వచ్చిందన్న అభిప్రాయం జనసామాన్యంలో ఫుల్ గా సక్సెస్ అయింది. అయితే అదే సమయంలో కొందరు నేతల తీరు ఏపీలో బీజేపీ ఎటు? ఆ పార్టీ వైఖరి ఏమిటి? అన్న విషయంలో అనుమానాలు, సందేహాలు మాత్రం అలాగే ఉన్నాయి. తాజాగా గురువారం (జనవరి 4)న జరిగిన పార్టీ ముఖ్య నేతల సమావేశంలో మెజారిటీ నేతలు తెలుగుదేశం, జనసేనతో కలిసే వచ్చే ఎన్నికలలో పోటీకి దిగాలని నిర్ద్వంద్వంగా చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎన్నికలలో బీజేపీ మద్దతుదారులు కూడా తమ ఫస్ట్ ప్రిఫరెన్స్ ఓటు తెలుగుదేశం పార్టీకి వేసిన పక్కన కూడా గుర్తు చేశారు. ఇప్పుడు కూడా అంటే వచ్చే ఎన్నికలలో సైతం ప్రభుత్వ వ్యతిరేక ఓటు గంపగుత్తగా తెలుగుదేశం పార్టీకే వెళుతుందని కుండబద్దలు కొట్టారు.ఈ పరిస్థితుల్లో పార్టీ కూడా స్పష్టమైన నిర్ణయం తీసుకోకపోతే ఈ మాత్రం ఉనికి కూడా బీజేపీ రాష్ట్రంలో లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అదే కేంద్ర మంత్రులు రాష్ట్ర పర్యటనలకు వచ్చిన సందర్భంగా ముఖ్యమంత్రి జగన్ ను కలవడానికి వెళ్లడంపై కూడా అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇది ప్రజలకు తప్పుడు సంకేతాలు పంపుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఏపీలో బీజేపీ, వైసీపీ ఒక్కటే అన్న భావన పోయేలా పార్టీ కార్యాచరణ ఉండాలని మెజారిటీ నేతలకు అభిప్రాయపడ్డారు. స్కిల్ కేసులో చంద్రబాబును జగన్ సర్కార్ అక్రమంగా అరెస్టు చేసిన సందర్భంలో మెజారిటీ ప్రజలు బీజేపీని అనుమానించిన గుర్తు చేశారు. తెలుగుదేశం, జనసేనతో పొత్తుకు వెడితేనే రాష్ట్రంలో బీజేపీ బతికి బట్టకడుతుందనీ, అంతకంటే ముందు రాష్ట్ర రాజధాని అమరావతేనని ప్రకటించాలని సూచించారు. సింగిల్ గా వెళ్తే బీజేపీ కనీసం ఒక్క సీటు కూడా గెలవలేదనీ, గెలవడం మాట అటుంచి కనీసం డిపాజిట్లు కూడా రావనీ కుండబద్దలు కొట్టారు. అయితే ఈ సమావేశం తరువాత పార్టీ నేత సత్యకుమార్ మాత్రం మీడియా ముందు డాంబికాలు పోయారు. రాష్ట్రంలో ఒక్క శాతం ఓటు కూడా లేని బీజేపీతో ఎవరైనా పొత్తు పెట్టుకోవాలంటే వారి నుంచే రావాలన్నారు. ముందుగా తెలుగుదేశం పొత్తు ప్రతిపాదనతో వస్తే అప్పుడు ఆలోచిస్తామన్నట్లుగా ఆయన మాట్లాడారు. అలాంటి వైఖరితోనే బీజేపీ ఏపీలో ఇప్పటికీ వైసీపీతోనే అంటకాగుతోందన్న అభిప్రా యం ప్రజల్లో బలంగా నాటుకుపోయింది. ఈ పరిస్థితుల్లో బీజేపీ వైఖరి ఏమిటి? పొత్తు విషయంలో ఆ పార్టీ నిర్ణయం ఏమిటి అన్న విషయంలో అయోమయం అలాగే కొనసాగుతోంది.

## హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టు తీవ్ర అభ్యంతరం

న్యూఢిల్లీ: కౌమార దశలో ఉన్న అమ్మాయిలు తమ కోరికను అణచివేయాలని కలకత్తా హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సుప్రీంకోర్టు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. తీర్పులోని ప్రతి కాపీ అభ్యంతరకరంగా ఉందని వ్యాఖ్యానించింది. ఇలాంటి తీర్పు రాయడం తీవ్రమైన తప్పిదమని. ఈ తీర్పు రాసిన న్యాయవాదులు కీలకమైన న్యాయ సూత్రాలను తీసుకోలేదని విమర్శించింది. గౌరవ హోదాలో ఉన్న న్యాయవాదులు ఇలాంటి తీర్పులలో తమ సొంత అభిప్రాయాలను చొప్పించడం సబబు కాదని సూచించింది.పశ్చిమబెంగాల్‌లో ఓ యువకుడు 14 ఏళ్ల బాలికను కిడ్నాప్ చేసి అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ కేసులో విచారణ జరిపిన ట్రయల్ కోర్టు నిందితుడికి 20 ఏళ్ల జైలుశిక్ష విధించింది. దీంతో నిందితుడు ట్రయల్ కోర్టు తీర్పును కలకత్తా హైకోర్టులో అప్పీల్ చేశాడు. గత ఏడాది అక్టోబర్‌లో ఈ కేసులో జస్టిస్ చిత్తరంజన్ దాస్, జస్టిస్ పార్థసారథి సేన్ హైకోర్టు అక్టోబర్‌లో హైకోర్టు డివిజన్ ??బెంచ్ విస్మయపరిచే తీర్పు చెప్పింది. కౌమార దశలో ఉన్న బాలికలు తమ వాంఛలను అదుపులో పెట్టుకోవాలని సూచించారు. ఆ రెండు నిమిషాల సుఖం కోసం బాలికలు పరాజితులుగా మిగిలిపోకూడదని ఉచిత సలహా ఇచ్చింది. అంతేగాక నిందితుడికి ట్రయల్ కోర్టు విధించిన 20 ఏళ్ల జైలుశిక్షను రద్దు చేసింది.ఈ కేసును గత డిసెంబర్ 8న సుప్రీంకోర్టు సుమోటోగా స్వీకరించింది. హైకోర్టు తీర్పు సవాల్ చేసే ఉ



ద్దేశం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందా.. లేదా..? తెలియజేయాలని పశ్చిమబెంగాల్ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. ఈ బెంగాల్ ప్రభుత్వం హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. జస్టిస్ ఉజ్జల్ భూయాన్, జస్టిస్ అభయ్ ఓకా ఆమోదని ద్విసభ్య ధర్మాసనం ఆ పిటిషన్‌పై విచారణకు స్వీకరించి, విధంగా హైకోర్టు తీర్పుపై తన అభ్యంతరం ఉంది. ఈ కేసులో తదుపరి విచారణ జనవరి 12న జరుగనుంది.

## తెలంగాణలో ఆమె పోటీపై హైప్.. హడావుడేనా?



హైదరాబాద్, అదిగో ఆమె మెదక్ నుంచి బరిలో దిగుతారు..? ఇదిగో మల్కాజిగిరి నుంచి పోటీ చేస్తారు.. కాదుకాదు చూడండి ఖమ్మం నుంచి రంగంలోకి దూకుతారు.. అసలు ఈసారి ఆమె పోటీనే చేయరు.. అనారోగ్యంతో ప్రత్యక్ష రాజకీయాల నుంచి తప్పుకొంటున్నారు.. దేశంలో ఏ నాయకుడు, నాయకురాలు పోటీ గురించి రాని ఊహాగానాలు ఆమె విషయంలో వస్తున్నాయి.. వీటిలో నిజం ఏమిటో కానీ.. మీడియా హైప్ మాత్రం మామూలుగా లేదు. అసలు ఏ విషయమూ నిర్ధారణ కాకున్నా.. రోజుకో నియోజకవర్గం పేరును ప్రస్తావిస్తూ హడావుడి చేస్తోంది.

**వస్తే సంచలనమే..**

తెలంగాణలో ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయదుందుభి మోగించింది. దీంతో దక్షిణాదిలో కర్ణాటక తర్వాత రెండో రాష్ట్రాన్ని ఖాతాలో వేసుకుంది. ఇక మిగిలింది కేరళనే. ఏపీపై ఎలాగూ ఆశలు లేవు. కాగా, ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ తెలంగాణ నుంచి ఎంపీగా పోటీ చేస్తారనే కథనాలు వస్తున్నాయి. టీపీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ సైతం.. తమ అగ్రనేతను పోటీ చేయాలని కోరుతూ తీర్మానం చేసి పంపింది. మరోవైపు పీసీసీ సమావేశం కూడా ఈ మేరకు తీర్మానం చేసింది. అయితే, ఇంతకూ సోనియా ఎక్కడినుంచి బరిలో దిగుతారనేది స్పష్టం కాలేదు. 2004 నుంచి సోనియా వరుసగా ఐదుసార్లు (2006 ఉప ఎన్నిక సహా) యూపీలోని రాయ్ బరేలీ నుంచి ఎంపీగా ఎన్నికవుతూ వస్తున్నారు. తాజాగా తెలంగాణలో అధికారంలోకి వచ్చాక సోనియా మెదక్ నుంచి పోటీ చేస్తారని ప్రచారం జరిగింది. దీనికితోడు ఆమె అత్తగారు ఇందిరాగాంధీ 1980లో మెదక్ నుంచి గెలిచారు. మెదక్‌గా ఉండగానే ఆమె ప్రధాని బాధ్యతల్లో దారుణ హత్యకు పాల్పడ్డారు. అలాంటి స్థానంలో సోనియా పోటీ అంటే అది సంచలనమే. వలస గుమ్మంలో.. తాజాగా సోనియాగాంధీ ఖమ్మం నుంచి లోక్ సభ బరిలో దిగుతారంటూ కథనాలు వస్తున్నాయి. ఖమ్మంలో ఎలాగూ బీఆర్ఎస్ బలహీనమే. కమ్యూనిస్టులు కాంగ్రెస్ వైపే ఉంటారు. కాంగ్రెస్ కు మొదటినుంచి ఖమ్మం జిల్లా పెట్టని కోట. ఇన్ని సమీకరణల మధ్యన సోనియాగాంధీని ఖమ్మం నుంచి పోటీ చేయిస్తే సులువుగా గెలిస్తే కూడా రాష్ట్ర నేతలు. సోనియా తెలంగాణలో ఎక్కడ పోటీ చేసినా గెలుపు పక్కా. కానీ మెదక్ కంటే ఖమ్మం అయితే మరీ సులువు. ఎందుకంటే.. ప్రాంతాలకు అతీతంగా నాయకులను ఆదరించడం ఖమ్మం వాసుల లక్షణం. నాదెండ్ల భాస్కరరావు, రేణుకా చౌదరి ఇలానే ఎంపీలుగా గెలుపొందారు.

**తెలంగాణ ఇచ్చిన సోనియాపై పోటీ ఉంటుందా..?**

ఎవరెన్ని చెప్పినా తెలంగాణ ఏర్పాటుకు సోనియా గాంధీ పట్టుదలే కారణం. ఆమె లేకుంటే ప్రత్యేక రాష్ట్రం వచ్చేదే కాదనేది సత్యం. అలాంటి సోనియా గాంధీ తెలంగాణలో ఎంపీగా పోటీ చేస్తే పార్టీలకు అతీతంగా ఓట్లు పడడం ఖాయం. బీఆర్ఎస్ శ్రేణులు సైతం సోనియాకే ఓటేస్తాయనడంలో సందేహం లేదు. సోనియాపై అసలు బీఆర్ఎస్ అభ్యర్థినే నిలపకూడదు. బీజేపీ మాత్రం కచ్చితంగా పెద్ద నాయకుడినే దింపే వీలుంటుంది.

### పేదలకు సక్రమంగా రేషన్ అందించాలి

కడప,ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థను పాడెక్కిస్తోందని సీపీఐ నగర కార్యదర్శి వెంకటశివ ధ్వజమెత్తారు. వెంటనే రేషన్ డిపోలలో ప్రతి రేషన్ కార్డుదారుడికి రేషన్ కోత లేకుండా అందేలా చూడాలని డిమాండ్ చేశారు. పేద, మధ్య తరగతి వర్గాలకు ఆసరగా ఉన్న ప్రజా పంపిణీ వ్యవస్థను జగన్ ప్రభుత్వం క్రమక్రమంగా

## కాళేశ్వరం ప్రాజెక్టుపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

కాళేశ్వరం:కాళేశ్వరం ప్రాజెక్టుపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం సీఎంను కోరారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ ప్రాజెక్టు పిల్లర్లు కుంగిపోవడం రాష్ట్ర వ్యాప్తంగా కలకలం రేపింది. తాజాగా రేవంత్ రెడ్డికి సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం కీలక విన్నపం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అవకతవకలపై దర్యాప్తును సీబీఐకి అప్పగించవద్దని తమ్మినేని కోరారు.

ఈ మేరకు ఆయన రేవంత్ కు లేఖ రాశారు. సీబీఐ, ఈడీ, ఐటీ వంటి కేంద్ర సంస్థలు కేంద్రం చేతిలో పావులా మారాయని లేఖలో తమ్మినేని పేర్కొన్నారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జరిగిన తొలి అసెంబ్లీ సమావేశాలు వాడీవేడిగా కొనసాగిన సంగతి తెలిసిందే. సమావేశాల సందర్భంగా పలు రంగాలపై శ్వేతపత్రాలను విడుదల చేసిన రేవంత్ ప్రభుత్వం గత కేసీఆర్ ప్రభుత్వాన్ని ప్రజల ముందు దోషిగా నిలబెట్టే ప్రయత్నం చేసింది. విద్యుత్ రంగంలో మూడు అంశాలపై జ్యుడీషియల్ విచారణకు ఆదేశిస్తున్నట్టు శాసనసభ సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ నేపథ్యంలో దర్యాప్తును సీబీఐకి అప్పగించకుండా సిట్టింగ్ జడ్జితో సమగ్ర న్యాయ విచారణ జరిపిస్తే మేలని సూచించారు. దీంతో పాటు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి




సంబంధించిన కొన్ని గణాంకాలను కూడా లేఖలో ప్రస్తావించారు. ప్రాజెక్టు నిర్మాణం కోసం ఇప్పటి వరకు రూ. 93 వేల కోట్లు ఖర్చు చేశారని చెప్పారు. ఇందులో బ్యాంకుల ద్వారా రూ. 87,449 కోట్లు మంజూరు కాగా రూ. 71,565.69 కోట్లు విడుదలయ్యాయని, ఈ మొత్తాన్ని ఖర్చు చేసేశారని తెలిపారు.

## సంపాదకీయం

శనివారం 06-01-2024

# జనం కోసం పనిచేసే వారికే జనబలం !

జనగళం మేమే..జనబలం మేమే. గులాబీదళం..పార్లమెంటులో ఉండాల్సిందే.. ఓటమి తరవాత ఇప్పుడు గులాబీ దళానికి ప్రజలు గుర్తుకు వస్తున్నారు. ప్రజలకు మేమే అండ అని చాటుకోవాలని తపన పడుతున్నారు. అయినా అహంకారం వీడినట్లుగా కానరావడం లేదు. తమ తప్పుల వల్లనే ఓటమి చెందా మని యువరాజావారు భావించడం లేదు. చేసిన తప్పులపై సమీక్ష చేసుకుని ఉంటే బాగుండేది. కానీ కొత్తగా ఏర్పడ్డ ప్రభుత్వంపై అప్పుడే నిందలు వేసే పనిలోపడ్డారు. నిలదీసే చర్యలకు పూనుకుంటున్నారు. మేడిగడ్డ అక్రమాలపై చీమకుట్టినట్లు లేదు. విద్యుత్ అప్పులపైనా నిజాలు చెప్పడం లేదు. అప్పుల చిట్టా విప్పితే ఆస్తులు సంపాదించి పెట్టామని గొప్పలు చెబుతున్నారు. ఉద్యోగులకు సకాలంలో జీతాలు ఇవ్వలేకనానా తిప్పలు పెట్టారు. 20 ఏళ్లనాటి జర్నలిస్టుల భూ సమస్యను పరిష్కరించలేదు. సుప్రీం తీర్పు ఇచ్చినా ఖాతరు చేయలేదు. రైతుబంధు లాంటి పథకాలతో వేలకోట్లు దుర్వినియోగం చేశారు. దళితబంధులోనూ అదే జరిగింది. వీటిపై విచారణ జరపాలన్న డిమాండ్‌ను సిఎం రేవంత్ రెడ్డి పట్టించుకుంటారా లేదా అన్నది చూడాలి. ఇకపోతే కాలేశ్వరంపై సిబిఐ విచారణ చేయించాలని సన్నాయి నొక్కులు నొక్కుతున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బిజెపి నేతల తీరు కెసిఆర్‌ను రక్షించే ఎత్తుగడ తప్ప మరోటి కాదు. సిబిఐకి అప్పగిస్తే.. ఏం జరుగుతుందో తెలియంది కాదు. అందువల్ల పదేళ్ల పాపాలపై రాష్ట్రంలోనే విచారణ జరగాలి. ఇన్ని పాపాలు చేసి..ఓడిపోయాక కూడా ఆత్మపరిశీలన చేసుకోకుండా అహంకారం ప్రదర్శించే నేతలు అవసరమా అన్నది ప్రజలు ఆలోచన చేయాలి. అలాగే ఇలాంటి వారు మన నాయకులని చెప్పుకోవడానికి సిగ్గుపడాలి. సమీక్షల పేరుతో ఇప్పుడు పార్లమెంటులో అడుగు పెట్టడం ఎలా అని ఆలోచన చేస్తున్నారు. ఆధునిక రాజకీయాల్లో రాటుదేలడమన్నది అంత సులువు కాదు..ప్రజల ఆదరణ పొందడం అన్నదీ మరీ అంత సులవూ కాదు...ప్రజల నాడి తెలుసుకోవాలి. ప్రజల్లో ఆదరణ పొందాలి. ఓట్ల కోసం కాదు..జనం కోసం ఆరాటపడే తపన అన్నది ఎంతమందిలో ఉంటుంది. ప్రజలంతా పార్టీలకు అతీతంగా తమ నాయకు డు ఫలానా అని చెప్పగలిగిన వారు ఎంతమంది ఉంటారు..? అలా ప్రజల గుండెల్లో గూడుకుట్టు కుంటే అంతకుమించిన అదృష్టం ఉంటుందా..? అలా ఎంతమంది చేస్తారు..ఎంతమంది జనం నాడి పడతారు... ఎంతమంది జనం గుండెచప్పుడు అవుతారు...అలా జనం గెండెచప్పుడుగా మారుతారు. ఇవీన్ని ఉన్నాయని నమ్మి తెలంగాణ ఉద్యమంలో ప్రజలంతా కెసిఆర్‌ను తమ నాయకుడిగా గుర్తించి తలపైకి ఎత్తుకున్నారు. తెలంగాణ యావత్ సమాజం కూడా కెసిఆర్ వెంటే నడిచారు. తెలంగాణ ఏర్పడ్డ తరవాత కూడా రెండుసార్లు అధికారం కట్టబెట్టారు. కానీ జరిగిందేమిటి..?ప్రజలతో నాకు పనిలేదన్నారు. సిఎంను కలవాల్సిన అవసరం ప్రజలకు ఏమిటని ప్రశ్నించారు. నేనే తెలంగాణ తెచ్చానని తలపొగరు ప్రదర్శించారు. నిస్వార్థ రాజకీయాలను ఔపోసన పట్టే వారు ఎంతమంది...? ప్రజలతో ఓట్లు వేయించుకుని..వారిని దూరం పెట్టి..ఎన్నికల ముందు వంగివంగి సలామ్ కొట్టే ఈ రోజుల్లో అరుదైన నేతలూ ఉన్నారు. అలాంటి వారిలో ఒడిశా సిఎం నవీన్ పట్నాయక్ ముందుంటారు. జనం గుండె చప్పుడుగా మారుతున్నారు. వారి కాలుకు ముల్లు గుచ్చుకుంటే తీయలేకపోవచ్చు..కానీ వారికి నేనున్నాననే ధైర్యం..భరోసా ఇవ్వగలిగే నాయకుల్లో తప్పుకుండా ఉండేవారు అరుదుగా కనిపిస్తారు. అలాంటి వారిలో చప్పున చెప్పుకునే నేత నవీన్ పట్నాయక్. అంతెందుకు మనదగ్గర ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య కూడా అలాంటి వారి కోవలోకే వస్తారు. కానీ ధరణిలో ఆయన భూమి కూడా ఆగమయ్యిందని తెలిసాక...కెసిఆర్ హయాంలో జరిగిన అకృత్యాలు తలచుకుంటేనే బాధేస్తోంది. ప్రజల సమస్యలను ఏనాడూ పట్టించుకోలేదు. తన ఫామ్ హౌజ్‌కు నీళ్ల కోసంకాళేశ్వరం డిజైన్ చేసుకున్న ఘనుడు కెసిఆర్. ప్రజదర్బార్‌లో వస్తున్న ఫిర్యాదులు చూస్తే బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన నిర్వాకమేమిటో అర్థం చేసుకోవచ్చు. ఇలాంటి వారిని నమ్మితే మళ్లీ గడీల పాలన తప్పదు. కానీ రేవంత్ రెడ్డి ఇప్పుడు సిఎం అయ్యాక చకచకా నిర్ణయాలు తీసుకుంటున్నారు. ప్రజలకు చేరువయ్యే పనుల గురించి ఆలోచన చేస్తున్నారు. ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేసేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారు. నిజానికి నేటి రాజకీయం కత్తి మీద సాములాంటిది. కాంగ్రెస్ లాంటి పార్టీలో ఓ వైపు అధినేతను మెప్పించాలి. పార్టీ ప్రభుత్వం ఇచ్చిన కార్యక్రమాలను ప్రజల చెంతకు చేర్చాలి. ప్రజల అభీష్టం కూడా నెరవేర్చాలి. ఈ రెండూ అంత సులవైన విషయాలు కావు. కానీ రెంటినీ అవలీలగా..త్రికరణశుద్ధిగా అమలు చేసే ధైర్యంతో..దమ్మున్న నేతగా ఎదగడమన్నది మన రేవంత్ రెడ్డికే దక్కింది. ప్రజలంటే ప్రేమ.. అధినేత అంటే ఆప్యాయత..ప్రజల్లో కలసిపోయి పనిచేసే తపన. ఇవన్నీ కలబోస్తే కనిపించే దృశ్యం రేవంత్ సంజీవయ్య అని చెప్పక తప్పదు. జనం గుండెచప్పుడు కావడం వల్లనే.. ప్రజలు తమ ఓటుతో నీవే మా నాయకుడి వని ఓటేసి నిరూపించారు. సామాన్యుడి నుంచి సిఎం పదవికి నేతగా ఎదగడం అన్నది సామాన్య విషయం కాదు. అందుకే పార్టీలకు అతీతంగా ప్రజలు ఆయనంటే ప్రత్యేక అభిమానం చాటుతున్నారు. నెలరోజుల్లోనే విలక్షణ శైలితో రేవంత్ ముందుకు సాగుతున్న తీరు ప్రజల్లో భరోసా కల్పిస్తోంది. పేదలకు మేలు జరిగేలా కార్యక్రమాలను తీసుకుని వెళుతున్నారు. అనేక పథకాలను పట్టాల కెక్కించే ప్రయత్నంలో ఉన్నారు. ఓట్లు వేయించుకుని...తాను ఎమ్మెల్యేగా గెలిచానని, సిఎంను అయ్యానని మిన్నకుంటే ప్రజలు ఎలా ఆదరిస్తారు.. అందుకే..నిరంతరం కృషి చేయాలి. ప్రజలంతా తమ బాధలను ఆత్మీయులకు చెప్పు కున్నంతగా చనువు ఇవ్వాలి. న్యాయం జరుగుతుందన్న నమ్మకం కలిగించాలి. సమస్యలను పరిష్కరిస్తూ.. భరోసా కలిగించాలి. గత ప్రభుత్వం హయాంలో ఇలాంటి అనుభవాలు లేవు. అందుకే కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందన్న దానికన్నా..రేవంత్ సిఎంగా మంచి చేస్తాడన్న నమ్మకం కలుగుతోంది. అదే రేపటి ఎన్నికల్లో నిలబెడుతుంది.

# బియ్యమే బంగారమాయే...



హైదరాబాద్, కొత్త ఏడాది సామాన్యుడి నెత్తిన బియ్యం రూపంలో పిడుగు పడింది. ప్రస్తుతం దేశంలో సన్న బియ్యం ధరలు చుక్కలు చూపిస్తున్నాయి. గత కొన్ని రోజులుగా ధరలు అమాంతం పెరగడంతో సాధరణ, మధ్య తరగతి జనం అల్లాడిపోతున్నారు..రెండు, మూడు నెలల క్రితం వరకు మామూలుగానే ఉన్న ధరలు ఆకాశాన్నంటాయి. పెరిగిన ధరలతో బియ్యం కొనాలనే ఆలోచన వస్తేనే సామాన్యుడికి చెమటలు పట్టే పరిస్థితులు నెలకొన్నాయి. గత సంవత్సరంతో పోలిస్తే 26 శాతం బియ్యం ధరలు పెరిగినట్లు మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి.

సన్న బియ్యం కిలో రూ.80 మాత్రమే

గతంలో ఒక క్వింటా సన్న బియ్యానికి రకాన్ని బట్టి 4వేల రూపాయల నుంచి 4500 రూపాయల వరకు ఉండగా.. ప్రస్తుతం ఈ ధరలు 7 వేల నుంచి రూ.8 వేల రూపాయలకు పెరిగిపోయాయి. గడిచిన నెల రోజుల వ్యవధిలోనే ఒక క్వింటల్ బియ్యం ధర 1000 నుంచి 1500 రూపాయలకు పైగా పెరగడం గమనార్హం. కిలో సన్న బియ్యం రకం ప్రస్తుతం మార్కెట్లో 75 నుంచి 80 రూపాయిలకు అమ్ముతున్నారు.. సాధరణంగా జనవరి నెలలో కోతలు పూర్తై కొత్త ధాన్యం మార్కెట్ లోకి వస్తుంది.. దీంతో బియ్యం ధరలు తగ్గుముఖం పడతాయి.. అయితే అందుకు భిన్నంగా ఒక్కసారిగా ధరలు రోజు రోజుకి పెరగడం విశేషం.అయితే ఇంతలా బియ్యం ధరలు పెరగటానికి ప్రధాన కారణం వరదల నష్టం వల్ల పంట దిగుబడి తగ్గిపోవడమే అని వ్యవసాయ నిపుణులు చెబుతున్నారు.

దుడ్డు బియ్యం ధరలకు రెక్కలు

సన్న బియానికి రెక్కలు రావడంతో సాధారణ, దుడ్డు రకం బియ్యానికి డిమాండ్ ఏర్పడింది..40 – 45 మధ్య ఉండే ఈ రకం బియ్యం దర నేడు ఏకంగా 50 రూపాయిలు దాటేసింది.. దీంతో దుడ్డు బియ్యం తినలేక.. పాత బియ్యం కొనలేక సామాన్యులు అవస్థలు పడుతున్నారు

రంగంలోకి కేంద్రంరూ.25 కే అందిచేందుకు ప్రయత్నం

కాగా.. ఈ ధరలను అదుపు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు చేపడుతోంది. ఇప్పటికే అన్ని రకాల బియ్యం ఎగుమతులపై నిషేధం విధించింది కేంద్రం. అంతేకాదు దేశంలోని ప్రజలకు రాయితీ కింద రూ.25 కే కిలో బియ్యాన్ని ఇవ్వాలని కూడా నిర్ణయించి ఆ దిశగా చర్యలు చేపడుతున్నారు. త్వరలోనే ఎంపిక చేసిన రాష్ట్రాలలో కిలో రూ .25 కి ఇచ్చే స్టోర్ లను ఏర్పాటు

# కొత్త ఏడాదిలోమరింత సమర్థంగా పనిచేయాలి

హైదరాబాద్, అటవీ శాఖ ప్రధాన కార్యాలయం అరణ్య భవన్‌లో కొత్త సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. అధికారులు, సిబ్బంది సమక్షంలో అటవీ సంరక్షణ ప్రధాన అధికారి ఆర్.ఎం. డోబ్రియాల్ కేక్ కట్ చేసి, అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. శాఖలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరూ కొత్త సంవత్సరంలో మరోసారి పని పట్ల పున:రంకితం కావాలని, ప్రభుత్వ ప్రాధామ్యాలకు అనుగుణంగా పని చేయాలని పీసీసీఎఫ్ కోరారు. విధి నిర్వహణలో సమయ పాలన, రాష్ట్ర వ్యాప్తంగా మరింతగా పచ్చదనం పెంపు, అటవీ రక్షణ ధ్యేయంగా పనిచేయాలని పిలుపు నిచ్చారు. అనంతరం జూనియర్ అటవీ అధికారుల సంఘం రూపొందించిన న్యూ ఇయర్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పీసీసీఎఫ్‌లు ఎం.సీ. ఫర్గ÷యిన్, సువర్ణ, అదనపు పీసీసీఎఫ్ సునీతా భగవత్, ఇతర ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# దేవుని సొమ్ము దేనికోసం ఖర్చు చేయాలి!

దేవుని సొమ్మును ప్రజల అవసరాలు తీర్చటానికి ఖర్చు చేయవచ్చా? లేదా? అన్న చర్చ తిరుపతి నగరంలో ప్రస్తుతం పెద్ద ఎత్తున జరుగుతున్నది. దేవుని సొమ్ము ప్రజల అవసరాలకు ఖర్చు చేయకూడదని గత అనేక ఏళ్లుగా బిజెపి అడ్డంకులు సృష్టిస్తున్నది. తిరుమల–తిరుపతి దేవస్థానం పాలక మండలి తిరుపతి అభివృద్ధికి తన బడ్జెట్‌లో ఒక శాతం నిధులు కేటాయించటం, తిరుపతి నగరంలో పారిశుధ్య పనుల నిర్వహణకు టిటిడి బాధ్యత తీసుకోవటాన్ని వ్యతిరేకిస్తూ బిజెపి కోర్టులో వ్యాజ్యాలు నడుపుతున్నది. ఇదే అంశంపై తెలంగాణకు చెందిన ఓ కేసులో భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి ఉదరు ఉమేష్ లలిత్, మరో న్యాయమూర్తి ఎస్ రవీంద్ర భట్‌లు గతంలో ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. 1863 దేవాదాయ చట్టాన్ని ఉదహరిస్తూ ఆలయాలకు అందే నిధులు ప్రజల నుంచి వచ్చినవే కాబట్టి అవి తిరిగి ప్రజలకే వెచ్చించాలని అన్నారు. సమాజం యొక్క పెద్ద అవసరాలను ప్రభుత్వమే కాకుండా ఆదాయం ఉన్న ఆలయాలు, మత సంస్థలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా తిరుమల–తిరుపతి దేవస్థానం నిర్వహిస్తున్న ఢిల్లీలోని విద్యాసంస్థ గురించి, కళాశాలలు, వైద్య సంస్థల గురించి న్యాయమూర్తులు ప్రస్తావించారు. దేశంలో 9 లక్షల ఆలయాలు ఉండగా ప్రభుత్వ నియంత్రణలో 4 లక్షలు ఉన్నాయని సామాజిక అవసరాలు తీర్చటం ఆలయాల బాధ్యతగా ఉండాలని చెప్పారు.

శుచి, శుభ్రతకు బిజెపి అడ్డు

ఇంటికొచ్చే ఎవరినైనా కాళ్లు, చేతులు కడుక్కుని లోపలికి రమ్మనటం ఆనవాయితీ. అలాంటిది తిరుపతి మీదుగా తిరుమలకు వెళ్లాల్సిన భక్తులకు అత్యంత శుభ్రంగా, పవిత్రంగా తిరుపతిని ఉంచటానికి టిటిడి తన నిధులను పారిశుధ్య నిర్వహణకు కేటాయింపులు చేస్తే బిజెపి అడ్డుపుల్ల వేసింది. తిరుపతి నగరాభివృద్ధికి ఒక శాతం నిధులను మున్సిపాలిటీకి కేటాయిస్తూ టిటిడి పాలక మండలి చేసిన తీర్మానంపై బిజెపి వ్యతిరేకిస్తూ అడ్డగోలు వాదనలు చేసింది. విశ్వహిందూ పరిషత్ ఎ.పి లోని అన్ని కలెక్టరేట్ కార్యాలయాల దగ్గర ధర్నాలకు పిలుపునిచ్చింది. ఈ పరిణామాలతో రాష్ట్ర ప్రభుత్వం వెనకడుగు వేసి టిటిడి చేసిన ప్రతిపాదనను తిరస్కరిస్తున్నట్టు ప్రకటించింది. తిరుపతి నగరానికి రోజుకు కనీసంగా లక్ష మంది భక్తులు వస్తుంటారు. గత ఏడాది పెరటాసి మాసం సందర్భంగా 5 లక్షల మంది తిరుమలకు వచ్చారు. వీరంతా తిరుపతి మీదుగా తిరుమలకు చేరుకోవలసిందే. ఇంత మంది భక్తుల విసర్జకాలు, వ్యర్థాలను నిర్వహించటానికి తమ శక్తి సరిపోవడం లేదని టిటిడి కూడా బాధ్యత తీసుకోవాలని స్థానిక మున్సిపాలిటీ టిటిడిని కోరింది. దీనికి సానుకూలంగా టిటిడి స్పందించి భక్తులు తిరుగాడే ప్రాంతాల పారిశుధ్య పనుల బాధ్యతను తానే తీసుకుని, టెండర్లను పిలిచింది. దీనిని వ్యతిరేకిస్తూ బిజెపి భక్తుల సొమ్మును దుర్వినియోగం చేస్తున్నారని కోర్టుకెక్కింది. కోర్టు మధ్యంతర ఉత్తర్వులతో పనులు ఆగాయి.ఈ చర్యతో దేవుని సొమ్ము ప్రజల కోసం ఖర్చు చేయటం సమంజసమా?! కాదా?! అన్న చర్చ ప్రారంభమైంది.1987లో ముఖ్యమంత్రి ఎన్‌టిఆర్ చొరవతో టిటిడి చట్టాన్ని పటిష్టం చేశారు. మిరాశి వ్యవస్థను (స్వామివారి ఆదాయంలో వాటాను పొందే బాపతు) రద్దు చేస్తూ టిటిడి నిధులు విద్య, వైద్యం, పారిశుధ్యం తదితరాలతో భక్తులు, యాత్రికుల అవసరాలు తీర్చే విధంగా చట్టంలో పలు అర్థవంతమైన మార్పులు చేశారు. 1986లో జస్టిస్ చల్లా కొండయ్య సిఫార్సుల మేరకు ఈ చట్టం రూపొందించబడింది. టిటిడి చట్టంలోని నాల్గవ ప్రకరణం, 7వ అంశంలో, 6(ఎ) సబ్‌క్లాజ్ 4లో నిధులను పారిశుధ్యం, విద్య, వైద్యం లాంటి పనులకు వెచ్చించవచ్చని స్పష్టంగా పేర్కొనబడింది.

దళితుల ఉపాధికి గండి

తిరుపతిలో పారిశుధ్య పనులను అడ్డుకోవటం ద్వారా బిజెపి దళితులు, గిరిజనుల, మహిళలు ఉపాధికి గండి కొట్టింది. టిటిడి పారిశుధ్య పనులు చేపట్టడం ద్వారా మరో 1600 కుటుంబాలకు ఉపాధి ఏర్పడేది. 1600 మంది కార్మికులకు పని కల్పించటానికి అవసరమైన ఏర్పాట్లు జరిగిన నేపథ్యంలో ఈ వర్గాలకు బిజెపి ద్రోహం తలపెట్టింది.టిటిడి నిధుల ఖర్చు విషయంలో బిజెపి దాని అనుయాయ సంస్థలు మొదటి నుంచి యాగీ చేయటం అనవాయితీగా మారింది.ముఖ్యమంత్రి ఎన్‌టి రామారావు మిరాశీ వ్యవస్థను రద్దు చేస్తూ 1987లో చేసిన చట్టాన్ని బిజెపి వ్యతిరేకించింది. టిటిడి ఆదాయంలో కొంత భాగాన్ని మిరాశీలకు చెల్లించాల్సిందేనని, సాంప్రదాయకంగా వస్తున్న మిరాశీ వ్యవస్థను రద్దు చేయటానికి ఎన్‌టిఆర్ ప్రభుత్వానికి హక్కు లేదని బిజెపి వాదించింది. మిరాశీలకు అండగా నిలబడింది.1988వ సంవత్సరంలో తిరుపతి భూగర్భ డ్రయినేజీ పనులకు రూ.25 కోట్లు అవసరమని, టిటిడి సమకూర్చాలని



తిరుపతి మున్సిపాలిటీ అభ్యర్థించింది. టిటిడి సానుకూలంగా స్పందించి రూ.25 కోట్లు కేటాయిస్తూ తీర్మానించింది.బిజెపి, విహెచ్‌పిలు ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా కోర్టుకెక్కాయి. రూ.25 కోట్లు కాస్తా రూ.100 కోట్లు ఖర్చు అయ్యేంత కాలం కోర్టులలో వ్యాజ్యాలు నడిపి చివరకు విహెచ్‌పి ఓడిపోయింది. టిటిడి గెలిచింది. నాడు నిర్మించిన భూగర్భ డ్రయినేజి నిర్మాణం నేటికీ తిరుపతికి తోడ్పడుతున్నది. ఆఖరుకు బిజెపి ప్రభుత్వం నిర్వహిస్తున్న స్మార్ట్ సిటీ జాబితాలో తిరుపతి స్థానం సంపాదించింది.తిరుపతి నగరానికి సమీపంలో కరకంబాడి వద్ద టిటిడి ఉద్యోగులకు ఇంటి స్థలాలు ఇవ్వాలని టిటిడి తీర్మానించగా నాటి ఇఓ ఐవైఆర్ కృష్ణారావు ద్వారా బిజెపి, విహెచ్‌పి, ఆర్‌ఎస్‌ఎస్‌లు కోర్టుకెక్కి అడ్డుకున్నాయి. ఏళ్ల తరబడి వ్యాజ్యాలు నడిచి ఇప్పుడు తిరుపతికి 30 కి.మీ దూరంలోని వడమాలపేటలో స్థలాలు కేటాయించారు. బిజెపి పుణ్యమా అని ఉద్యోగులు ఉసూరుమంటున్నారు. తిరుపతిలో ట్రాఫిక్ కష్టాలు తీరటానికి టిడిపి హయాంలో మున్సిపాలిటీ, టిటిడి, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా నిర్మాణం తలపెట్టిన గరుడ వారధి (ప్రస్తుతం శ్రీనివాస సేతు)ని బిజెపి అడ్డుకుని హైకోర్టు మెట్లెక్కింది. ప్రజాగ్రహంతో వెనక్కు తగ్గి తన పిల్‌ను ఉపసంహరించుకుంది. తిరుపతి రోడ్ల అభివృద్ధికి, ఉద్యోగుల, కాంట్రాక్టు కార్మికుల సౌకర్యాలు, వేతనాల పెంపుకు, విద్యా వైద్యానికి టిటిడి ఖర్చు చేయటాన్ని బిజెపి అడుగడుగునా వ్యతిరేకిస్తున్నది.రాష్ట్రానికి తలమానికంగా ఉన్న తిరుపతి స్విమ్స్ ఆసుపత్రిలో డాక్టర్ పోస్టుల భర్తీకి టిటిడి నోటిఫికేషన్ విడుదల చేస్తే హిందూ డాక్టర్లను మాత్రమే రిక్రూట్ చేసుకోవాలని బిజెపి నానా యాగీ చేసింది.

బిజెపి రెండు నాల్కల ధోరణి

24 మందితో ఉన్న ప్రస్తుత టిటిడి బోర్డులో బిజెపి అనుకూలురు తొమ్మిది మంది ఉన్నారు. కర్ణాటక బిజెపి ఎంఎల్‌ఏ సైతం సభ్యునిగా ఉన్నారు. తిరుపతి అభివృద్ధికి టిటిడి నిధులు ఒక శాతం ఖర్చు చేయటానికి, పారిశుధ్య పనుల నిర్వహణకు వీరంతా అనుకూలంగా బోర్డులో తీర్మానం చేశారు. బోర్డులో ఉన్న బిజెపి సభ్యులు అనుకూలం. బోర్డు బయట ఉన్న బిజెపి వ్యతిరేకం. తిరుమల కొండపై బిజెపి వైఖరి ఒక రకంగా, కొండ కింద బిజెపి వైఖరి మరో రకంగా ఉండటాన్ని పలువురు విమర్శిస్తున్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి టిటిడి నిధుల వినియోగంపై తిరుపతికి వచ్చి మరీ నిరసన తెలిపారు. బోర్డులోని బిజెపి సభ్యులు ఆమోదం తెలిపి మీరెందుకు వ్యతిరేకిస్తున్నారన్న దానిపై ఆమె నోరు మెదపలేదు.

సమరసతా ఫౌండేషన్ పేరిట బిజెపి దందా

టిటిడిలో సమరసతా సేవ ఫౌండేషన్ పేరిట బిజెపి తన దందాను సాగిస్తున్నది. శ్రీవాణి ట్రస్టు నిధులతో ఆలయ నిర్మాణాలు, హిందూ ధర్మం ప్రచారం పేరిట కోట్లాది రూపాయల నిధులను ఈ ఫౌండేషన్ ఖర్చు చేస్తున్నది. ఇది అమరావతి కేంద్రంగా ఎపి, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలలో ఖర్చు చేస్తున్నది. ఐఏఎస్‌లుగా పని చేసి రిటైరయి ప్రస్తుతం బిజెపి నాయకులుగా చలామణి అవుతున్న ఐవైఆర్ క్రిష్ణారావు, దాసరి శ్రీనివాసులు వంటి వారు, విహెచ్‌పి, ఆర్‌ఎస్‌ఎస్‌లలో చురుగ్గా పని చేస్తూ రిటైరైన అధికారులు ఈ ఫౌండేషన్‌లో ఉన్నారు. వీరికి టిటిడి ఇప్పటికే కోట్లాది రూపాయలు సమర్పించుకున్నది. ప్రస్తుత ఇఓ ధర్మారెడ్డిని విహెచ్‌పి నేతలు ఇటీవల విహెచ్‌పి సమావేశాలకు పిలిచి మరీ సన్మానించారు. ధర్మారెడ్డి సేవలను ప్రశంసించారు. టిటిడి నిధులు ఆలయ నిర్మాణాలకు, హిందూ ధర్మ ప్రచారానికి మాత్రమే ఖర్చు చేయాలని బిజెపి, ఆర్ఎస్ఎస్, విహెచ్‌పిలు అదే పనిగా మాట్లాడుతున్నాయి. టిటిడి నిర్వహిస్తున్న సామాజిక కార్యక్రమాలను కొనసాగించాల్సిన ఆవశ్యకత ఉన్నది. బిజెపి ఒత్తిడికి తలొగ్గి ప్రజోపయోగ పనుల నుంచి వెనక్కు మళ్లటం చారిత్రక తప్పిదమవుతుంది. ప్రస్తుత టిటిడి ఛైర్మన్ కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలోని పాలక మండలి, రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు, భక్తులకు మేలు జరిగే వ్యవహారాలలో వెనక్కు తగ్గకుండా అమలు జరపాలి.

# నాలుక కరచుకుని...క్షమాపణలు

ముంబై,రాముడు మాంసాహారి అంటూ సంచలన వ్యాఖ్యలు చేసిన శరద్ పవార్ వర్గానికి చెందిన ఎన్సీపీ నేత జితేంద్ర అవద్ ఎట్టకేలకు క్షమాపణలు చెప్పారు. తాను ఎవరి మనోభావాలు దెబ్బతీయాలని అనుకోలేదని చెప్పారు. తన వ్యాఖ్యల పట్ల ఎవరైనా బాధపడితే క్షమించాలని కోరారు. మహారాష్ట్రలోని షిర్డీలో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న జితేంద్ర అవద్ శ్రీరాముడు శాఖహారి కాదని మాంసాహారేనని అన్నారు. 14 ఏళ్ల పాటు అడవిలో వనవాసం ఉన్న వ్యక్తి శాకాహారం కోసం ఎక్కడికి వెళ్తారని ప్రశ్నించారు. అయోధ్యలో రామ మందిర ప్రతిష్ఠాపన మహోత్సవానికి ముందు జితేంద్ర అవద్ చేసిన కామెంట్స్ సంచలనంగా మారాయి. ఈ క్రమంలో బీజేపీ నేతలతో పాటుగా హిందువులు ఆయనపై మండిపడుతున్నారు. హిందువులు ఆదర్శపురుషునిగా భావించే శ్రీరామునిపై ఇలాంటి నీచమైన కామెంట్స్ చేసిన తేంద్రపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని డిమాండ్ చేశారు. మహారాష్ట్ర సీఎం దీనిపై స్పందించాలన్నారు. శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ప్రధాన పూజారి ఆచార్య సత్యేంద్ర దాస్ ఈ వాదనలను తీవ్రంగా ఖండించారు, రాముడు తన వనవాస సమయంలో ఫలాలు తినేవాడని చెప్పారు. రాముడిని అవమానించేలా కించపరిచే విధంగా జితేంద్ర అవద్ మాట్లాడుతున్నారని మండిపడ్డారు.

# జోరుగా వరినాట్లు...

హైదరాబాద్ : ప్రతికూల వాతావరణంలోనూ రైతులు పంటల సాగు పట్ల ఉత్సాహంగా ముందుకు సాగుతున్నారు. యాసంగిలో రైతులు పెద్ద ఎత్తున వరిసాగుపై మొగ్గు చూపుతున్నారు. కృష్ణా, గోదావరి నదుల పరీవాహక రాష్ట్రంలోని ప్రధాన జలాశయాల్లో ఆ యకట్టుకు సరిపడినంత నీటి సరఫరా చేయలేకపోయారు బోరు బావుల కింద పెద్ద ఎత్తున వరినాట్లు వేస్తున్నారు. భూగర్భజలాల లభ్యతను ఆధారంగా చేసుకుని ఇప్పటికే రాష్ట్రంలో వరిసాగు సాధారణ విస్తీర్ణంలో 18.84 శాతం వరినాట్లుపడ్డా యి. మార్కెట్‌లో ఆకాశన్నంటుతున్న బియ్యం ధ రలే రైతుల్లో వరిసాగు పట్ల ఆశలు రేకెత్తిస్తున్నాయి. పాత బియ్యం ఇప్పటికే క్వింటాలు నాణ్యతను బట్టి రూ. 7వేలనుంచి 8వేలకు చేరువయ్యా యి.సన్నరకాల బియ్యం ధరలు సామాన్యులకు చుక్కలు చూపిస్తున్నాయి.ఫైన్‌క్వాలిటి రకం రిటైల్‌గా కిలో 80 రూపాయలకు విక్రయిస్తున్నారు. ఇ దే రీతీలో ధరలు పెరుగుతూ పోతే రికార్డు స్థాయిలో బియ్యం ధర సెంచరీ కొట్టినా ఆశ్చర్యపోవాల్సి వస్తోందని బియ్యం వ్యాపారులు చెబుతున్నారు. రాష్ట్రంలో యాసంగి పంటల సీజన్ కింద అన్ని రకాల పంటలు కలిపి 54.93లక్షల ఎకరా ల విస్తీర్ణంలో పంటలు సాగు చేయాలని వ్యవసాయశాఖ లక్ష్యంగా పెట్టుకుంది. అందుకు తగ్గట్టుగా పంటల వారీగా వ్యవసాయ ప్రణాళికను రూపొందించింది. అయితే అందులో సింహభాగం వారిపంట సాగుకే ప్రాధాన్యతనిచ్చింది. రాష్ట్రంలో ఈ సీజన్‌లో 40.50 లక్షల ఎకరాల సాధారణ విస్తీర్ణంలో వరిసాగును అంచనా వేసింది.మొక్కజొన్నలు, జొన్నలు, పప్పుధాన్యాలు, ఇతర రకాల నూనెగింజలు కలిపి ఈ యాసంగిలో కేవలం 14.43లక్షల ఎకరాల్లో సాగులోకి వస్తుందని అంచనా వేసింది. వరిసాగుకు అవసరమైనంత సాగునీరు అందుబాటులో ఉంచలేకపోయింది, రైతులు సాహసించి వరిసాగు దిశగా దూసుకుపోతున్నారు.

గత నెల మూడవ వారం నుంచి రాష్ట్రంలో వరినాట్ల ప్రక్రియ మొదలైంది. సాధారణ విస్తీర్ణంలో ఈ సమయానికి 5.43 లక్షల ఎకరాల్లో వరినాట్లు పడాల్సివుంది. అయితే ఇప్పటికే సీజన్ నార్మల్‌కు మించి 2లక్షల ఎకరాల్లో వరినాట్లు పడ్డాయి. సీజ న్ ప్రారంభం నుంచి బుధవారం నాటికి రాష్ట్రంలో మొత్తం 7.62లక్షల ఎకరాల్లో వరినాట్లు నిల్వలున్న వ్యవసాయశాఖ. మొత్తం సీజన్ నార్మల్‌లో ఇప్పటికే 18.84 శాతం వరిసాగు జరిగినట్టు తెలిపాయి. కృష్ణానది పరీవాహకంగా ఉన్న ప్రధాన ప్రాజెక్టుల్లో ఈ సారి నీటి వనరులు అడుగంటాయి. జూరాల ప్రాజెక్టులో కేవలం 6.97టిఎంసికి మాత్రమే నిలువ ఉన్నాయి. శ్రీశైలం జాలశయంలో నీటిమట్టం రోజురోజుకు అడుగంటుతోంది. ఈ ప్రాజెక్టులలో నీటినిల్వ 49టికిలకు పడిపోయింది. దిగువన నాగార్జున సాగర్‌లోనూ అదే పరిస్థితి. సాగర్‌లో 154టికిల్స్ నిలువ ఉన్నాయి. శ్రీశైలం, సాగర్ రిజర్వాయర్లలో డెడ్ స్టోరేజీలు పోగా మిగిలిన నీరు సరైన అవసరాలకే సరిపోతుందని అధికారులు తేల్చారు. నాగార్జున సాగర్ ఆయకట్టుకు నీటివిడుతలు లేకపోవటంలో రైతులు పెద్ద ఎత్తున భూగర్భ జలాలపై ఆధారపడి బోర్ల కింద వరినాట్లు వేస్తున్నారు. గోదావరి నది పరీవాహకంగా ప్రాజెక్టులలో నీటి వనరులు కొంత ఆశాజనకంగా ఉన్నాయి.అయి తే ఇక్కడ శ్రీరాంసాగర్,నిజాంసాగర్, మిడ్‌మానేరు, లోయర్ మానేరు, సింగూరు తదితర ప్రాజెక్టుల కింద ఆయకట్టును కుదించి ఆన్‌ఆండ్ ఆఫ్ పద్దితిలో నీటివిడుదలను నియంత్రిస్తున్నారు. ఉత్తర తెలగాణలో అధిక శాతం రైతులు బోర్ల కిందనే వరినాట్లు వేస్తున్నారు. రాష్ట్రంలో అత్యధికంగా నిజామాబాద్ జిల్లాలో 2.02లక్షల ఎకరాల్లో వరినాట్లు పడ్డా యి. జోగులాంబ గద్వాల జిల్లాలో 1.23 లక్షల ఎకరాలు, నల్లగొండ జిల్లాలో 1.11లక్షల ఎకరాల్లో వరినాట్లు వేశారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలో 55వేలు, కరీనగర్ జిల్లాలో 36వేలు, వరంగల్ జిల్లాలో 20వేలు, సిద్ధిపేట జిల్లాలో 20వేలు, జగిత్యాల జిల్లాలో 11వేలు,పెద్దపల్లి జిల్లాలో 16వేలు.

2.76లక్షల ఎకరాల్లో పప్పుధాన్య పంటలు

రాష్ట్రంలో యాసంగి సీజన్‌కింద ఇప్పటి వరకు 2.76 లక్షల ఎకరాల విస్తీర్ణంలో పప్పుధాన్య పంటలు సాగులోకి వచ్చాయి. ఈ సీజన్‌లో కంది, పప్పుశనగ, పెసరు, మినుము, ఉలవ వంటి పప్పుధాన్య పంటల సాగు మొత్తం 4.21లక్షల ఎకరాల్లో సాగు చేయాలన్నది లక్ష కాగా ఇప్పటి వరకు 3.22లక్షల ఎకరాల్లో ఈ పంటలు సాగులోకి రావాల్సి ఉంది. అయితే సాధారణ విస్తీర్ణంలో 65.56 శాతం సాగులోకి వచ్చినట్టు అధికారులు గుర్తించారు. గింజ పంటల విస్తీర్ణం 3.71లక్షల ఎకరాల్లో ఇప్పటి వరకు 2.04లక్షల ఎకరాల్లో ఈ పంటలు సాగు చేశారు.

# అస్సాంలో ఘోర రోడ్డు ప్రమాదం

అస్సాం,అస్సాంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. గోలాఘాట్ జిల్లాలో తెల్లవారు జామున జరిగిన ప్రమాదంలో 12 మంది మృతి చెందగా.. 25 మందికి తీవ్రగాయాలు అయ్యాయి. గాయపడిన వారిలో చాలా మంది పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని కూడా ప్రకటించారు. గోలాఘాట్ జిల్లాలోని దేర్గావ్ సమీపంలోని బలిజన్ గ్రామంలో ఈ రోడ్డు ప్రమాదం జరిగింది. 45 మందితో విహారయాత్రకు వెళున్న ఓ బస్సు బొగ్గు లారీని ఢీ కొట్టింది. రెండు వాహనాలు బలంగా ఢీ కొనడంతో వాహనాల మధ్య ప్రయాణికులు ఇరుక్కుపోయారు. దీంతో.. పెద్ద ఎత్తున ప్రాణ నష్టం జరిగింది. ఈ ప్రమాదంపై సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు, రెస్క్యూ సిబ్బంది వెంటనే ఘటన స్థలానికి చేరుకుని సహాయకచర్యలు చేపట్టారు. గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించారు.ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు గాయపడిన ప్రయాణికులను జోర్హాట్ మెడికల్ కాలేజీ ఆస్పత్రికి తరలించారు. వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉందని ఆసుపత్రి సిబ్బంది తెలిపారు. అక్కడికక్కడే మృతి చెందిన 12 మంది ప్రయాణికుల మృతదేహాలను స్వాధీనం చేసుకుని పోస్ట్‌మార్టంకు తరలించారు.

# ఆర్మూర్ మున్సిపల్ చైర్‌పర్సన్‌పై అవిశ్వాసం

నిజామాబాద్,ఆర్మూర్ మున్సిపల్ చైర్ పర్సన్ పండిత్ వినీతపై అవిశ్వాసం నెగ్గింది. బీఆర్ఎస్‌కు చెందిన వినీతపై సొంత పార్టీ కౌన్సిలర్లు అవిశ్వాసం ప్రవేశపెట్టారు. ఆర్డీవో వినోద్ కుమార్ ఆధ్వర్యంలో అవిశ్వాస తీర్మానం పెట్టడం జరిగింది. మొత్తం 36 మంది కౌన్సిలర్లకు గాను 24 మంది అవిశ్వాసానికి అనుకూలంగా తీర్మానం చేయడం జరిగింది. దీంతో వినీత పదవీచ్యుతురాలయ్యారు. కొత్త చైర్ పర్సన్ ఎన్నికకు త్వరలోనే కౌన్సిల్ సమావేశం జరగనుంది. సమావేశానికి ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి హాజరయ్యారు.

# ప్రయాణికులకు గుడ్ న్యూస్

న్యూఢిల్లీ, ప్రయాణికులకు ఇండిగో విమానయాన సంస్థ గుడ్ న్యూస్ చెప్పింది. ఇప్పటివరకు ఉన్న ఫ్యూయల్ ఛార్జీలను టికెట్ల నుంచి తగ్గించింది. ఇండిగోసంస్థ అధికార ప్రతినిధి ఒకరు గురువారం నాడు ఈ విషయాన్ని మీడియాకు వెల్లడించారు. ఇటీవల ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ ధరలను తగ్గాయి. దీంతో టికెట్లపై ఫ్యూయల్ ధరలను సంస్థ తగ్గించింది. దేశీయంగా, అంతర్జాతీయ రూట్లలో ఇంధన ధరలను వెనక్కి తీసుకుంటున్నామని ప్రకటించింది. తగ్గిన ధరలు ఈ రోజు నుంచి అమల్లోకి వస్తాయని స్పష్టంచేసింది. 3 నెలల క్రితం 2023 అక్టోబర్ నెలలో ఏటీఎఫ్ ధరలు పెరిగాయి. దీంతో ఇండిగో (ఎనిటతిఉ నీ) తమ టికెట్లపై ధరలను పెంచాల్సి వచ్చింది. ఇప్పుడు తగ్గడంతో వెంటనే తగ్గించేసింది. తమ సంస్థ ఇచ్చిన వాగ్దానానికి కట్టుబడి ఉందని తెలిపింది. ఎయిర్ లైన్ నిర్వహణ ఖర్చులలో ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ భాగం అయ్యిందని.. అందుకోసమే గతంలో ఛార్జీలను పెంచి.. ఇప్పుడు తగ్గించామని వివరించింది. ఇండిగో విమానయాన సంస్థ తీసుకున్న నిర్ణయంపై ప్రయాణికులు హర్షం వ్యక్తం చేశారు.

# దర్యాప్తులో జోక్యం కుదరదు

న్యూఢిల్లీ : అదానీ గ్రూప్ హిండెన్‌బర్గ్ వ్యాజ్యంలో బుదవారం సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. ఈ అంశానికి సంబంధించి క్యాపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ వెలువరించిన క్లీన్‌చిట్ సమర్థనీయమే అని చెప్పింది. సెబీ దర్యాప్తులో జోక్యం చేసుకోలేమని, దర్యాప్తును సిట్‌కు లేదా సిబిఐకి అప్పగించాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. ఈ పరిణామం ప్రముఖ వ్యాపారవేత్త మిలియనీర్ గౌతమ్ అదానీకి ఆయన కంపెనీలకు భారీ స్థాయి విజయంగా మారింది. ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్, న్యాయమూర్తులు జెబి పార్థీవాలా, మనోజ్ మిశ్రాతో కూడిన ధర్మాసనం వెలువరించిన తీర్పులో ఈ కేసును ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)కు అప్పగించాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. సిట్ సిబిఐ దర్యాప్తు అవసరం లేదు. వేరే దర్యాప్తు క్రమం కోసం సూచన ప్రాతిపదికన ఏమీ కనబడటం లేదని ధర్మాసనం. అమెరికాకు చెందిన షార్ట్ సెల్లెర్ హిండెన్‌బర్గ్ పరిశోధనా సంస్థ ఒసిసిఆర్‌పి అదానీ సంస్థలపై పలు కీలక ఆరోపణలతో వెలువరించిన నివేదిక హిండెన్‌బర్గ్ రిపోర్టుగా నిలిచి వివాదం అయింది. కేసు దాఖలు అయిన పలు పిటిషన్ల విచారణ తరువాత అత్యున్నత న్యాయస్థానం తీర్పు వెలువరించింది. ఒసిఆర్‌పిని బిలియనీర్ జార్జ్ సోరోస్ ఇతరులు తమ నిధులతో ఏర్పాటు చేశారు.హిండెన్‌బర్గ్ కేసులో సెబీ దర్యాప్తు సక్రమమే అయినప్పుడు విచారణ అపనమ్మకాలు అవసరం లేదని ధర్మాసనం తేల్చిచెప్పింది. హిండెన్‌బర్గ్ వెలువరించిన ఆరోపణలకు సంబంధించిన మొత్తం 24 అంశాలలో సెక్యూరిటీస్ అండ్ ఎక్స్చేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా (సెబీ) 22 విషయాలను దృష్టిలో ఉంచుకుంది. అదానీ షేర్ల వ్యవహారాలు అన్ని సక్రమంగానే ఉన్నాయని సెబీ అందిస్తుంది. సెబీ సంబంధిత విషయాలలో అధీకృత సంస్థగా ఉంది. ఈ సంస్థ నిర్ధారణ జోక్యం చేసుకునే అధికారం పరిధి కోర్టుకు లేదు. పార్లమెంట్‌లో నిర్దేశిత చట్టం ద్వారా కొన్ని విధివిధానాలను రూపొందించడం జరిగింది. సంబంధిత చట్టాలు, నిబంధనలు (డెలిగేటెడ్ లెజిస్లేషన్ లేదా సెకండరీ లెజిస్లేషన్) అంశాల జోలికి వెళ్లదల్చుకోలేదని చెప్పారు. ఈ తీర్పులో ఛీఫ్ జస్టిస్ చంద్రచూడ్ విచారిస్తూ పిటిషనర్లు తమ వాదనలకు వార్తా పత్రికల కథనాలు, థర్ట్‌పార్టీ అయిన వ్యవస్థీకృత నేరాల అదుపు రిపోర్టింగ్ సంస్థల నివేదికలపై ఆధారపడి వాదనలకు దిగితే అవి చెల్లెరవని తేల్చిచెప్పారు. సుప్రీంకోర్టు 46 పేజీల తీర్పు వెలువరించింది. సెబీ వంటి సంస్థల దర్యాప్తులో సుప్రీంకోర్టు అత్యంత అసాధారణమైన సందర్భాల్లోనే జరుగుతుంది. అధీకృత సంస్థ కొట్టొచ్చే , ఉద్దేశపూరిత రీతిలో వేరే విధంగా దర్యాప్తునకు జరిగినట్లు అయితే, దీనిని నిర్ధారించగలిగితే అప్పుడు న్యాయస్థానాలు ఇందులో జోక్యం చేసుకునేందుకు స్పందించినట్లు తెలిపారు. సెబీ దర్యాప్తు నివేదికను సవాలు చేస్తూ దాఖలు అయిన పిటిషన్లను పూర్తిగా కొట్టివేస్తున్నామని ధర్మాసనం అందించింది. సెబీ దర్యాప్తు ఈ సంస్థ వల్ల ఈ సంస్థ సమగ్ర దర్యాప్తు తీరుతెన్నుల పట్ల నిర్ధిష్టరీతిలో విశ్వాసం ఏర్పడిందని కూడా ధర్మాసనం వ్యాఖ్యానించింది. హిండెన్‌బర్గ్ నివేదిక కోరుతూ షేర్‌హోల్డర్లు ఎవరైనా నష్టాలకు గురి అవుతున్నారు అయితే, కేంద్ర ప్రభుత్వ సంస్థ దర్యాప్తు సంస్థ దర్యాప్తు చేపట్టాల్సి ఉంది. హిండెన్‌బర్గ్ నివేదిక ఇతర కంపెనీలు ఏమైనా స్టాక్‌మార్కెట్ అంతర్గత వ్యవహారాలలో అక్రమరీతిలో చొరబడి, తమ అనుకూల వాతావరణానికి స్పందించారా? అనేది కూడా తేల్చాల్సి ఉందన్నారు.

మిగిలిన రెండు కేసుల విచారణకు మూణ్నెళ్ల గడువు

సెబీ ఇప్పటివరకూ వదిలేసిన మిగిలిన రెండు పూర్తి స్థాయి దర్యాప్తు, మూడు నెలల వ్యవధిలో ముగించాలని తీర్పును స్పష్టం చేశారు. ఆరోపణలు ఉన్నాయి హిండెన్‌బర్గ్ స్టాక్ మార్కెట్ వ్యవహారాలలో జోక్యం చేసుకున్నట్లా ? నిబంధనలను ఉల్లంఘించారా? అనేది తేల్చాల్సి ఉందని , దీనికి అనుగుణంగా చర్యలు తీసుకోవాలని సెబీని, ప్రభుత్వాన్ని నిలుపుదల. అదానీ గ్రూప్ తన షేర్లలో అవకతవకలకు సహాయంతోందని, షేర్ల విలువలను ఎక్కువగా చూపిందని, ఖాతాల్లోనూ మోసాలకు కారణమని హిండెన్‌బర్గ్ రిపోర్టు ఇవ్వడం దేశంలో తీవ్ర వివాదానికి దారితీసింది. ప్రధాని మోడీ అదానీకి తరచూ అండగా ఉ ంటున్నారని, అక్రమాల విషయంలో మోడీ పాత్ర నిర్ధారణ జరగాల్సి ఉందని కాంగ్రెస్ ఇతర విపక్షాలు డిమాండ్ చేశాయి.

సత్యమే గెలిచింది : గౌతమ్ అదానీ

సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పుపై గౌతమ్ అదానీ స్పందించారు. నిజం నిరూపితం అయింది. ధర్మం జయించిందని, తమ సంస్థల ద్వారా దేశ ప్రగతికి తాము మరింతగా సేవలు అందిస్తామని తెలియచేసుకుంటున్నట్లు సామాజిక మాధ్యమాల ద్వారా ప్రసారాలు. గౌరవనీయ సుప్రీంకోర్టు తీర్పుతో సత్యమేవ జయతే నానుడి నిర్ధారితం అయిందని చెప్పారు. వారికి అండగా నిలిచిన వారికి అందరికీ ధన్యవాదాలని వివరించారు.

## బిఆర్ఎస్ పార్టీకి నోటీసులు

హైదరాబాద్, బీఆర్ఎస్ పార్టీ భవన్‌కు రెవెన్యూ శాఖ అధికారులు నోటీసులు జారీ చేశారు. పార్టీ కార్యాలయంలో టీ న్యూస్ ఛానల్ ద్వారా వ్యాపారం చేయడంపై నోటీసులు ఇచ్చారు. పార్టీ ఆఫీస్ నుంచి టీ న్యూస్ ఛానల్‌ను ఎప్పటిలోగా షిఫ్ట్ చేస్తారో వారంలోగా వివరణ ఇవ్వాలని బీఆర్ఎస్ భవన్ ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డిని రెవెన్యూ అధికారులు నోటీసులో పేర్కొన్నారు. కాగా 2011 నుంచి టీ న్యూస్ ఛానల్‌ను యాజమాన్యం బీఆర్ఎస్ భవన్‌లోనే

# రేవంత్ వ్యూహం ఇదేనా ?



హైదరాబాద్,తెలంగాణ ఏర్పడిన పదేళ్ల తర్వాత అధికారంలో వచ్చిన కాంగ్రెస్ పార్టీ అదే జోష్ తో పార్లమెంట్ ఎన్నికల్లో మెజారిటీ స్థానాల్లో గెలుపొందే దిశగా అడుగులు వేస్తోంది. వరుసగా రెండు పర్యాయాలు కూటమి ఎన్డీఏ కూటమిని దించేందుకు ఏర్పాటైన ఇండియా దక్షిణాది రాష్ట్రాలపై దృష్టి కేంద్రీకరించింది. కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ హస్తగతం కావడంతో మరింత ఉత్సాహంతో అడుగులు వేస్తోంది.తెలంగాణలో మొత్తం 17 లోక సభ నియోజకవర్గాలలో 15 స్థానాలపై కాంగ్రెస్ ఫోకస్ పెట్టింది. ఎన్నికల అసెంబ్లీ మాదిరిగానే పార్లమెంటు ఎన్నికలలో సీపీఐతో పొత్తు పెట్టుకోవాలని కాంగ్రెస్ ఆలోచిస్తోంది. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ఉమ్మడి ఖమ్మం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం నుంచి పోటీ చేసి అత్యధిక మెజార్టీతో గెలుపొందడంతో రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కూడా మిత్ర ధర్మం పాటించాలని కాంగ్రెస్, సీపీఐలు భావిస్తున్నాయి. సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ కమ్యూనిస్ట్ లకు కంచుకోట అయిన ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి పోటీ చేయవచ్చనే వార్తలు వెలువడుతున్నాయి. గతంలో తాను పోటీ చేసిన ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని సీపీఐ అధిష్టానం ఇప్పటికే నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో కొత్తగూడెం సీపీఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు తరపున నారాయణ విస్తృతంగా ప్రచారం చేశారు. ఉద్యమాలే ఊపిరిగా ప్రజా క్షేత్రంలో తెలంగాణలో ఉభయ కమ్యూనిస్ట్ పార్టీలు కనిపించకుండా బిఆర్ఎస్ అధ్యక్షుడు కెసిఆర్ వేసిన స్కెచ్ లో సిపిఐ, సిపిఎం పార్టీలు బలపడ్డాయి. మునుగోడు ఉ ప ఎన్నికల్లో బిఆర్ఎస్ (అప్పటి టిఆర్ఎస్ ) అభ్యర్థి గెలుపుకు కృషి చేశాయి. 2023 అసెంబ్లీ ఎన్నికలలో కూడా మిత్రధర్మాన్ని పాటించాలని ఉభయ కమ్యూనిస్ట్ పార్టీలు అనుకున్నప్పటికీ కెసీఆర్ పొమ్మనక పొగ బెట్టాడు. కమ్యూనిస్ట్ లను దగ్గరకు రానీయకపోవడానికి మరో కారణం ఉంది. దేశ రాజకీయాల్లో బిజెపి కూటమి ఎన్ డి ఏ వర్సెస్ కాంగ్రెస్ కూటమి ఇండియా ఉంది. ఇండియాలో ఉభయ కమ్యూనిస్ట్ పార్టీలు ఉన్నాయి. ఈ కారణంగానే బిఆర్ఎస్ కమ్యూనిస్ట్ పార్టీలతో ఎటువంటి చర్చలు జరపకుండా మొత్తం 119 స్థానాల్లో అభ్యర్థులను ప్రకటించారు. దీంతో ఇండియాకి నేతృత్వం వహిస్తున్న కాంగ్రెస్ కమ్యూనిస్ట్ పార్టీలకు ఆపన్న హస్తం అందించింది. సీట్ల సర్దుబాటులో కొత్తగూడెం సీపీఐకి కేటాయించింది. 1999 అసెంబ్లీ ఎన్నికలలో సీపీఐ అభ్యర్థిగా గెలిచిన కూనంనేని సాంబశివరావు కే ఈసారి టికెట్ ఇచ్చి గెలిపించుకుంది. ఈ ఎన్నికలలో బిజెపి బి టీం బిఆర్ఎస్ అని తెలంగాణ ప్రజలకు అర్థం అయ్యింది. రాజకీయాలలో టక్కుటమారా గజకర్ణ గోకర్ణ విద్యలు తెలిసిన కెసీఆర్ ఈ ఎన్నికలలో హ్యాట్రిక్ కొట్టాలని ఆశించి భంగపడ్డారు. గత ఎన్నికల ఫలితాల తర్వాత ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీని అసెంబ్లీ కనబడకుండా కెసీఆర్ వేసిన ఎత్తుగడ. మెజార్టీ స్థానాలు టిఆర్ఎస్ గెలిచిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలను బిఆర్ఎస్ లో చేర్చుకుంది. ఈ ఎన్నికలలో కాంగ్రెస్ వేవ్ తీవ్రంగా ఉండటంతో సిట్టింగ్ ఎమ్మెల్యేలు ఓడిపోయారు. కమ్యూనిస్ట్ లు కాంగ్రెస్ ను గెలిపించారు. సర్దుబాట్లలో సిపిఎంకు మిర్యాలగూడ సీట్లకు కాంగ్రెస్ హామీ ఇచ్చినప్పటికీ సిపిఎం కినుక వహించి వైదొలగింది. సీపీఎం ఒంటరిగా 19 స్థానాల్లో పోటీచేసి అన్ని స్థానాల్లో ఓడిపోయింది. లోకసభ ఎన్నికలలో తిరిగి కాంగ్రెస్ పార్టీతో మైత్రి కొనసాగించాలని సీపీఎం యోచిస్తున్నట్లు తెలుస్తోంది.

### నేను ఉన్న పార్టీ జెండా ఎగరాలని కోరుకున్నాను

ఖమ్మం,ఖమ్మం జిల్లాలోని సత్తుపల్లి ఓ ప్రైవేట్ పంక్షన్ హాల్ లో కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ జన్మదిన వేడుకల్లో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సత్తుపల్లి నియోజకవర్గం కీర్తి ప్రతిష్ట నిలిపిన ప్రజలందరికి ధన్యవాదాలు చెప్పారు. నన్ను అక్కున చేర్చుకున్న కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలకు ధన్యవాదాలు.. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాడటానికి ప్రాధాన్యత గల నియోజకవర్గం సత్తుపల్లి.. గతంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న ఖమ్మం జిల్లా అభివృద్ధికి పాటు పడ్డాను.. నేను ఉన్న పార్టీ జెండా ఎగరాలని కోరుకున్నాను అని ఆయన చెప్పుకొచ్చారు. సత్తుపల్లి ప్రజలు ధైర్యవంతులు.. రాగమయి గెలుపుతో సత్తుపల్లి సత్తా చూపించారు.. ప్రభుత్వ కార్యక్రమాలు ఏం చేపట్టిన సత్తుపల్లిలోనే ముందుగా చేపడతాను అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

# ఎవరి మేలు కోసం భూమి హక్కుల చట్టం?

రాష్ట్ర ప్రభుత్వం భూహక్కుల చట్టం ఎపి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ 27/ 2023 అక్టోబర్ 31 నుండి అమలులోకి వచ్చే విధంగా జీవో నెంబర్ 572 విడుదల చేసింది. ఈ చట్టం వల్ల రైతులకు, ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని రైతులకు సమగ్ర హక్కుల రికార్డు తయారవుతుందని చెప్తున్నది.కేంద్ర ప్రభుత్వ అజమాయిషీ లోని నీతి ఆయోగ్ ఈ చట్టాన్ని ప్రతిపాదించింది. మోడల్ ల్యాండ్ టైటిల్ యాక్ట్ రూపొందించబడింది. అన్ని రాష్ట్రాలు చట్టాలు చేయాలని కోరింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చట్టాన్ని రూపొందించి రాష్ట్రపతి ఆమోదానికి పంపడం, రాష్ట్రపతి ఆమోదం పొందడంతో అక్టోబర్ 31 నుంచి అమలుకు పూనుకుంది. కేంద్ర ప్రభుత్వం మోడల్ యాక్ట్ రూపొందించిన కొన్ని నిర్ధారణలు ప్రకటించబడ్డాయి.

1.దశాబ్దాల పాటు (సగటు 20 సంవత్సరాలు) సాగుతున్న కోర్టు లిటిగేషన్లను అరికట్టి మూడు సంవత్సరాలలో ప్రజలకు వివాదాలు లేని రికార్డు తయారు చేయడం.

2. ప్రభుత్వానికి, పెట్టుబడిదారులకు, మౌళిక సౌకర్యాలు కల్పించే వారికి అవరోధాలు లేకుండా చూడడం-భూమి మార్కెట్‌ను అభివృద్ధి పరచడం.

3. పట్టణ, గ్రామీణ సంస్థల ఆదాయాలు పెంచడం.

4. సన్న చిన్నకారు రైతులకు పరపతి కల్పించడం.

5.పట్టణీకరణలో పెరుగుతున్న గృహ అవసరాలు తీర్చడం.

6. బినామీ ట్రాన్సాక్షన్లు అరికట్టడం, బ్లాక్ మనీని అరికట్టడం. ఈ వస్తువులను సాధించాలంటే అన్ని రాష్ట్రాలు చట్టం చేయాలి. అలా మన రాష్ట్ర ప్రభుత్వం కూడా చట్టం చేసి అమలులోకి తెచ్చింది. రూల్స్ విడుదల చేయవలసి ఉంది. ఈ చట్టం అమలుకు గాను మూడు స్థాయిలలో (1. భూమి నియామక అధికారి, 2. భూమి ప్రాధికార సంస్థ, 3 భూమి ప్రాధికార సంస్థ) నిర్వహణ వ్యవస్థలను ఏర్పాటు చేసింది.

భూ సర్వే

రాష్ట్రంలో గత రెండు సంవత్సరాల భూముల సర్వే కార్యక్రమం జరుగుతుంది. సర్వేయర్ల ద్వారా కాకుండా డ్రోన్ల ద్వారా సర్వే జరుగుతుంది. వ్యవసాయ భూములతో పాటు గ్రామ కంఠాలు, మంద బయళ్ళు, తదితర భూములన్నీ సర్వే చేస్తున్నారు. ఈ సర్వేను గుర్తించే సరిహద్దులు సక్రమంగా రావడం వాస్తవ విస్తీర్ణానికి, డ్రోన్‌లు చూపిస్తున్న విస్తీర్ణానికి పొంతన ఉన్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. సర్వే చేసిన గ్రామాలలో పట్టాదారు పుస్తకాలు ఇస్తున్నారు. పార్సిల్‌లో ఉన్న రైతులందరికీ జైంట్ పట్టాలు ఇస్తున్నారని, క్రయ విక్రయ భూములకు బ్యాంక్ తనఖాలకు అందరి ఆమోదం కావాలన్న షరతు ఉన్నదని విమర్శలు వచ్చాయి. భూమి నమోదు అధికారిగా స్థానిక ఎమ్మార్వో ఉండాలి. సంచార మొబైల్ ఎమ్మార్వోగా మరొకరిని నియమించారు. భూ సర్వే ప్రాజెక్టు పనులలో నమోదు చేయాలి. భూమి కలిగిన యజమాని నివాస గృహం లేదా స్థలం కలిగిన యజమాని మీకు ఉన్న హక్కు పత్రాలను కట్టబెట్టిన అధికారికి అందించాలి. అన్నీ సక్రమంగా ఉంటే నమోదు చేస్తారు. కోర్టు లిటిగేషన్‌లో ఉ న్నా, సరిహద్దు వివాదం ఉన్నా, దాయాదుల తగాదాలు ఉన్నా యజమానికి రాతపూర్వకంగా ఇవ్వాలి. ఈ లిటిగేషన్లన్నీ రిజిస్టర్‌లో నమోదు చేసి అప్పిలేట్ అధికారికి తెలిపారు. రైతుకు పట్టాదారు పాసు పుస్తకం ఇచ్చిన పట్టాదారు అధికారి దగ్గర డిజిటలైజ్ చేసినదే అధికారయుతంగా ఉంటుంది. ఇది మార్పు చేసే అవకాశం ఉంటుంది. ఇది రైతుకు ఏ మాత్రం క్షేమకరం కాదు. రైతుకు ఇచ్చిన పట్టాదారు పాసు పుస్తకం అధికార పత్రంగా ఉండాలి. రికార్డు అయిన రెండు సంవత్సరాల్లో ఎవరైనా అప్పీలు అధికారికి అభ్యంతరం దాఖలు చేయవచ్చు. నిరూపణ అయ్యేవరకు పెండింగ్‌లో ఉంటుంది. లోని 64వ క్లాజు ప్రకారం నిరూపించుకోలేకపోతే ఆ రైతు లేదా స్థల యజమానికి ఆరు మాసాల జైలు, రూ.50 వేలు జరిమానా చట్టం విధించవచ్చు.

అప్పిలేటు అధికారి

జిల్లా స్థాయిలో జైంట్ కలెక్టర్ హెూదాకు తగ్గని అధికారిని అప్పిలేటు అధికారిగా నియమిస్తారు. అధికారుల నుండి వచ్చిన, నేరుగా రైతులు లేదా ఇతరుల నుండి వచ్చిన ఫిర్యాదులను ఈ అధికారి విచారించి తీర్పు వెలువరుస్తారు. రెండు సంవత్సరాల వ్యవధిలో తీర్పులు ఇవ్వాలి. అప్పిలేట్ అధికారి ఇచ్చిన



తీర్పు అంగీకారం కాకపోతే హైకోర్టుకు వెళ్ళాలి. జూనియర్, సీనియర్ సివిల్ కోర్టులకు, జిల్లా కోర్టులకు వెళ్ళకూడదు. సివిల్ కోర్టులు, జిల్లా కోర్టులు కలుగజేసుకోకూడదు. సన్న చిన్నకారు రైతాంగం హైకోర్టు వరకు వెళ్లలేరు. వెళ్లినా భూ మాఫియా ముందు నిలువలేరు. రైతాంగానికి న్యాయం అందని ద్రాక్షపండే అవుతుంది. భారత దేశంలోని నాలుగు మూల స్తంభాలలో జరిగిన న్యాయస్థానం ఒకటి తమకు అన్యాయం అయినప్పుడు కోర్టును ఆశ్రయించడం ప్రజలకు రాజ్యాంగం కల్పించిన హక్కు సామాన్య ప్రజానీకానికి అందుబాటులో ఉండే డివిజినల్, జిల్లా న్యాయస్థానాలకు వెళ్లకుండా ఆంక్షలు విధించడం రాజ్యాంగ విరుద్ధం.

భూ ప్రాధికార సంస్థ

రాష్ట్ర స్థాయిలో ఐదుగురు సభ్యులతో భూప్రాధికార సంస్థ ఏర్పడుతుంది. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 630 జీవో ద్వారా భూ ప్రాధికార సంస్థను నియమించింది. సిసిఎల్ ఛైర్మన్‌గాను, సర్వీస్ సెటిల్‌మెంట్ కమిషనర్‌ను ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ డివిజన్ ??కమిషనర్ గాను, మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ కమిషనర్, పంచాయతీరాజ్ కమిషనర్ సభ్యులుగా భూ ప్రాధికార సంస్థను ఏర్పాటు చేసింది. ఈ సంస్థకు చట్టం రెండు కర్తవ్యాలను నిర్దేశించింది.

1. స్థిర చరాస్తులను సంపాదించడానికి కలిగి ఉండడానికి, ఆస్తికి మార్కెట్‌ను సృష్టించి ఖర్చు చేయడానికి దావా వేయడానికి అవకాశం ఇచ్చింది. 2. దస్తావేజులకు, లైసెన్సులకు సంబంధించిన సమాచారం కోసం ఫీజులు నిర్ణయించి వసూలు చేయడం, ప్రభుత్వం నుండి లేదా సంస్థల నుండి సహాయం, గ్రాంట్లు, దానాలు, చందాలను, బహుమతులను, ధర్మాదాయములను స్వీకరించవచ్చు%8ా%అని 5వ అధ్యాయం 30, 31 క్లాజులలో స్పష్టంగా ఉ ంది. ఈ చట్టం ప్రకారం భూక్రయ విక్రయాలపై, కట్టడాల పైన, లైసెన్సులపై ఫీజులు పెంచడం, వసూలు చేయడం, ప్రభుత్వానికి, స్థానిక సంస్థలకు వాటాలు పంచడం చేస్తుంది. ఇప్పటికే ఆస్తుల విలువలు పెంచడం, చార్జీలు పెంచడం వల్ల సన్న, చిన్నకారు రైతాంగం పేద మధ్యతరగతి గృహ, స్థల యజమానులు భరించలేనంతగా ఉన్నాయి.ప్రభుత్వ భూములను, ప్రైవేటు భూములను సమీకరించడం వాటిని కాంపెనీలకు, రియల్టర్లకు అమ్మే అధికారం పొందింది. అందుకు అనుగుణంగానే ఈ చట్టం ఆమోదించిన వెంటనే రాష్ట్రంలో 15 లక్షల 56 వేల మంది 26 లక్షల ఎకరాల బంజరు భూములపై ??నిషేధాన్ని 35వ నెంబర్ జీవో ద్వారా ఎత్తివేసింది. ఇటీవల కాలంలో షరతులతో దళితులకు, గిరిజనులకు ఇచ్చిన బీఫారం భూములను సైతం భూ ప్రాధికార సంస్థ స్వాధీనం చేసుకునే అవకాశం కలిగింది. సహాయం, దానములు, చందాలు, బహుమతులు ఇవ్వగలిగిన కంపెనీలకు పేదల భూములు గుంజుకోవడానికి రాజమార్గం ఏర్పడింది.గతంలో కేంద్ర ప్రభుత్వం జాతీయ సంస్థకు, రైల్వే లైన్‌లకు 500 మీటర్ల వరకు గల భూముల నిర్మాణాలకు నిషేధం విధించింది. కోస్టల్ రెగ్యులేటెడ్ జోన్ పరిధిని మరొక 500 మీటర్లకు పెంచింది. అనంతపురం అమరావతి జాతీయ రహదారి ప్లానులో అవసరమైన దానికన్నా వెడల్పును బోర్డు జంక్షన్‌లో అదనపు భూములను తీసుకోవడానికి నోటిఫికేషన్ కూడా ఇచ్చిన విషయం విధితమే.అదానీ, అంబానీల వంటి కంపెనీలకు గిడ్డంగుల నిర్మాణం, వ్యాపార కారిడార్లు ఏర్పాటు చేయడానికి ఈ చట్టం బాగా ఉపకరిస్తుంది. భూ ప్రాధికారానికి అధికారాన్ని కట్టబెట్టడం సంస్థ సంస్థల ప్రయోజనాల కోసమేననడంలో ఎటువంటి సందేహం లేదు. అందుకే ఈ భూ హక్కుల చట్టం రద్దుకు పోరాడవలసి ఉంది.

# ఇసుక మేటలతో ఇబ్బందులు

కాకినాడ, ప్రతి ఏడూ నదిలో డ్రెడ్జింగ్ పనులు జరక్కపోవడంతో ఇసుకమేటలు వేస్తున్నాయి. ఫలితంగా నీరు నిల్వలు ఉండట్లేదు. దీనికి తోడు ఎత్తిపోతల పథకాల నిర్వహణ కూడా సరిగా లేకపోవడంతో ఇవి అక్కరకు రాకుండా పోతున్నాయి. ప్రస్తుతం గోదావరిలో నీటి నిల్వలు అడుగంటడంతో రబీకి నీరు అందట్లేదు. అంగులూరు క్వారీకొండ వరకు వచ్చిన నది అక్కడి నుంచి రెండు పాయలుగా విడిపోయింది. ఎక్కువ భాగం పశ్చిమకు పోగా, మిగిలినది తూర్పు వైపున పారుతోంది. తొర్రిగడ్డ ఎత్తిపోతలు ఆ ప్రదేశంలోనే నిర్మించడంతో నదిలో నీటిమట్టం ఎప్పుడూ 14 మీటర్లకు తగ్గక నిరాటకంగా నీరు అందుతుందని అధికారులు తెలిపారు. ఉన్న పథకాలన్నింటిలో అక్కడే ఎక్కువ లోతు ఉందన్నారు. పుష్కర ఎత్తిపోతల పథకాల ద్వారా రబీలో మెట్టకు నీటి విడుదలకు అవకాశమే లేదు. ఒక ఏడాది రబీలో తొర్రిగడ్డ ఎత్తిపోతల ద్వారా మొక్కజొన్న పంటకు నీరివ్వని విషయం తెలిసిందే. ఇప్పుడు మెట్టకు పుష్కర 1,2 పథకాల ద్వారా నీరిచ్చే ప్రసక్తే లేదని యంత్రాంగం పేర్కొంది. కొత్తగా చేపట్టిన నీటిపారుదల ప్రాజెక్టు పనులు పూర్తి కావాలంటే ప్రస్తుతం పోలవరం, పుష్కర పథకాల కాల్వల్లో చుక్క నీరు ఉండకూడదు. ఉన్న నీటినే ఎక్కడికక్కడే తోడివేయాల్సి ఉంటుంది. వర్షాలు ఎక్కువగా ఉండటం, గోదావరికి వరదలు ఉండటంతో ఎత్తిపోతల పథకాల కిందకు నీరు అందుతుంది. అనంతరం నీటి నిల్వలు లేకపోవడంతో ఎత్తిపోతల పథకాలు పనికిరాకుండా ఉంటున్నారు. జనవరి నుంచి మే వరకు 8 పంపుసెట్లను ఓవరాయిలింగ్ చేసి మరమ్మతులు పూర్తి చేసి జూలైకు మెట్టకు నీరు విడుదల చేసే పనిలో ఉన్నామని అధికారులు వివరించారు.

# రైతాంగాన్ని పట్టించుకోని మోడీ

నిజామాబాద్, రైతుల పంట ఉత్పత్తులపై ఎంఎస్‌పీ ధరపై 20శాతం బోనస్ అధికంగా చెల్లించాలని ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ నేత షబ్బీర్ అలీ డిమాండ్ చేశారు. అధికారంలోకి రాకముందు రైతులకు పండగ అంటూ వరాలు ప్రకటించిన మోడీ ఇప్పుడు రైతాంగం గురించి పట్టించుకోవడం లేదన్నారు. ఏటా మద్దతు ధరల కోసం ఆందోళనలు చేస్తున్నా పట్టించుకోవడం లేదన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. బియ్యం ధరలు అమాంతంగా పెరిగిన పట్టింపు లేదన్నరు. ప్రజలతో సంబంధం లేకుండా కేంద్ర ప్రభుత్వ పాలన సాగుతోందని అన్నారు. నోట్ల రద్దు తర్వాత 50 రోజుల్లో సమస్య పరిష్కారమవుతుందని చెప్పారని ఎంత మంది నల్లకుబేరులను బయటకు తీసుకొచ్చారని ప్రశ్నించారు. రానున్న రోజుల్లో మళ్లీ దేశానికి కాంగ్రెస్ పరిపాలన అవసరమని గుర్తించారని చెప్పారు. సామాన్యులు, పేదలు పడుతున్న ఇబ్బందులపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని ప్రజల్లో ఎండగడుతామని అన్నారు. ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలతో రోజు కూలీ, కార్మికులు, పేదలు, సామాన్యులపై ప్రభావం పడిందన్నారు. పదేళ్లు కావస్తున్నా కష్టాలు గట్టెక్కలేదన్నారు. ఏవర్గంకూడా ఆనందంగా లేదని, రాహుల్ నాయకత్వంలో రాష్ట్రంలో లాగేనే దేశంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని షబ్బీర్ అలీ అన్నారు.

# రేవంత్ మార్క్...

హైదరాబాద్: సిఎం రేవంత్‌రెడ్డి పరిపాలన రంగంలో తన మార్కు ఉండేటట్లుగా బ్యూరోక్రాట్ల బదిలీలు, పోస్టింగ్‌లు ఇస్తూ సంచలనాత్మకమైన నిర్ణయాలు తీసుకుంటున్నారు. అం దులో భాగంగానే గత ప్రభుత్వ పాలనకు, తన హ యాంలో పాలనకు తేడా చూపించాలని, ప్రజా ప్ర భుత్వ పాలన అంటే ఎలా ఉంటుందో కూడా ప్రజలకు, అధికార యంత్రాంగానికి తెలియజేసే విధం కీలకమైన పదవుల్లో తనకు, తన మంత్రివర్గ సహచరులకు తెలిసిన ఐఎస్ అధికారులను గుర్తించి, బ్యూరోక్రాట్లపై సమగ్రంగా అధ్యాయం చేసి పోస్టింగ్‌లు ఇస్తున్నారని, ఈ విషయంలో ఎలా టి తొందరపాటుకు తావులేకుండా బదిలీ ప్రక్రియను చేపట్టారని కొందరు సీనియర్ అధికారులు సై తం వ్యాఖ్యానిస్తున్నారు. ప్రభుత్వ పాలనలో తనదైనశైలిలో మార్పును చూపించే కార్యక్రమంలో భాగంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కీలకమైన స్థానాల్లో తోటి బ్యూరోక్రాట్‌లతో అనేక విమర్శలను ఎదుర్కొన్న అధికారులపై ఇంటెలిజెన్స్ వర్గాలతో తగిన సమాచారం తెప్పించండి, ఒక్కొక్కరు ఐఎస్ఎస్ అధికారి అధ్యయనం చేసిన తర్వాత బదిలీలు చేపట్టారని వివరించారు.అందులో భాగంగానే గత ప్రభుత్వంలో సిఎంఓ కార్యదర్శిగా మిషన్ భగీరథ, నీటిపారుదల శాఖ కార్యదర్శిగా పనిచేసిన స్మిత సబర్వాల్‌ను బదిలీ చేసే విషయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సీనియర్ అధికారులు, చీఫ్ సెక్రటరీ శాంతి కుమారిల నుంచి సమగ్ర సమాచారం తెప్పించుకొని, సమీక్షించుకొన్న తర్వాతనే బదిలీ చేసినట్లు అధికారులు వివరించారు. స్మితా సబర్వాల్ నీటిపారుదల ప్రాజెక్టుల పరిశీలనకు హెలికాప్టర్‌లో వెళ్ళేవారని, అలా హెలికాప్టర్‌లో ప్రాజెక్టులను పరిశీలించిన మొదటి ఐఎస్ఎస్ అధికారి స్మితా సబర్వాల్‌ని తోటి ఐఎస్ అధికారులు అనేక విమర్శలు చేయడం, రాజకీయంగా ఆ విమర్శలపై దుమారం రేపిన విషయాల్లో నిజమెంత కనబరచడం జరిగింది. కార్యదర్శిగా బదిలీ చేశారు. పైగా రాష్ట్ర కేడర్ ఐఎస్ అధికారుల గురించి, వారి వ్యవహారశైలి గురించి చీఫ్ సెక్రటరీ శాంతి కుమారికి స్పష్టమైన అవగాహన ఉందని, అందుకే చీఫ్ సెక్రటరీ సలహాలు, సూచనలను పాటిస్తూ సీఎం రేవంత్ రెడ్డి తగిన విధంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని వివరించారు.ఒక సీనియర్ ఐఎస్ అధికారిని బదిలీ చేస్తే ఆ పదవికి ఎవ్వరు తగిన అధికారిగా పోస్టింగ్ ఇస్తే బాగుంటుందనే అంశాలను కూడా కూలంకషంగా సమీక్షించుకొన్న తర్వాతనే బదిలీల ప్రక్రియను చేపడుతున్నారని వివరించారు. ఈ నేపథ్యంలోనే త్వరలోనే మరికొందరు సీనియర్ ఐఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ వంటి ఆలిండియా సర్వీస్ (ఈఐఎస్) అధికారుల బదిలీలు, పోస్టింగ్‌లు ఉంటాయని వివరించారు. ప్రొఫెషనల్‌గా బదిలీలు, పోస్టింగ్‌ల కార్యక్రమం జరుగుతోందని తెలిపారు.

రాష్ట్రంలో 26 మంది ఐఎస్‌ల బదిలీ

రాష్ట్రంలో వివిధ హెూదాల్లో పని చేస్తున్న 26 మంది ఐఎస్‌లను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో సీఎంఓలో అధికారిగా పనిచేసిన స్మితా సభర్వాల్ కూడా ఈ లిస్టులో ఉన్నారు. ఈమెకు రేవంత్ రెడ్డి ఎలాంటి బాధ్యతలు అప్పగిస్తారోనని గత కొద్ది రోజులుగా ఉత్కంఠ నెలకొనగా బుధవారంతో అది తెరపడింది. స్టేట్ ఫైనాన్స్ కమీషన్ సభ్య కార్యదర్శిగా స్మితా సబర్వాల్‌ను నియమించారు. ఇప్పటి వరకు స్మిత సబర్వాల్ నిర్వహించిన నీటిపారుదలశాఖ కార్యదర్శి పదవిలో రాహుల్ బొజ్జా, పురావస్తుశాఖ డైరెక్టర్‌గా భారతి హెూళికేరి, గనులశాఖ ముఖ్య కార్యదర్శిగా మహేశ్ దత్ ఎక్కా, పాడి పరిశ్రమ అభివృద్ధి సమాఖ్య డైరెక్టర్‌గా చిట్టెం లక్ష్మి, కార్మికశాఖ కార్యదర్శిగా కృష్ణ ఆదిత్య, కాలుష్య నియంత్రణ మండలి సభ్య కార్యదర్శిగా బుద్ధప్రకాశ్, మైనార్టీ గురుకులాల కార్యదర్శిగా ఉన్నారు. .ఖానమ్, టిఎస్ఎంఎస్ఐడిసి ఎండిగా ఆర్.వి.కర్ణన్,

# ఎవరా చిన్ని..కారెక్టర్ లెస్ ఫెలో..



విజయవాడ ,ఎన్టీఆర్ జిల్లా విజయవాడ పార్లమెంటరీ నియోజకవర్గంలో టీడీపీ అంతర్గత కుమ్ములాట వైసీపీకి వినోదం పంచుతోంది. 2014, 2019 లోక్ సభ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓ కంచుకోటగా మారిన విజయవాడ పార్లమెంటరీ నియోజకవర్గంలో.. టీడీపీలో అంతర్గత ఆదిపత్య పోరు తారాస్థాయికి చేరింది. ఈ ఆధిపత్య పోరాటానికి కేశినేని నాని కుటుంబమే కీలకం కావటం విశేషం. విజయవాడ ఎంపీ టికెట్ కోసం కేశినేని బ్రదర్స్ తన్నులాట తెరమీద సంచలనం రేపింది. మరోసారి తాను బరిలో దిగుతానని సిట్టింగ్ ఎంపీ కేశినేని నాని ఘంటాపథంగా చెబుతుండగా..తనకు టీడీపీ అధిష్టానం అండదండలు ఉన్నాయని, ఇప్పటికే హామీ ఇచ్చిందని కేశినేని నాని సోదరుడు కేశినేని చిన్ని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో తిరువూరులో బుధవారం టీడీపీ సమన్వయ కమిటీ భేటీలో ఇరు వర్గాలు బాహాబాహీకి దిగాయి. కుర్చీలతో దాడికి దిగాయి. ఈ ఘర్షణలో ఎస్ఐ గాయపడ్డారు. ఈ నెల 7న తిరువూరులో చంద్రబాబు సభ నేపథ్యంలో ఏర్పాట్లపై స్థానిక నేతలను సమన్వయ పర్చేందుకు కేశినేని నాని, కేశినేని చిన్ని తిరువూరు వెళ్లారు. అక్కడ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీతో అసలు చిచ్చు మంటలు రేపింది. ఫ్లెక్సీలో నాని ఫోటో లేకపోవడంతో ఆయన వర్గీయులు రెచ్చిపోయారు. కుర్చీలు విరగ్గొట్టి, ఫ్లెక్సీలు చించి తిరువూరు టీడీపీ ఇన్‌ఛార్జ్ దత్తుపై విరుచుకుపడ్డారు.

తిరువూరు కార్యాలయానికి వెళ్లిన నాని..

ఈ విషయం తెలిసి కేశినేని చిన్ని .. తిరువూరు టీడీపీ కార్యాలయానికి చేరుకున్నారు. ఆయనను నాని వర్గీయులు అడ్డుకోవడంతో ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఈ ఘటనపై కేశినేని నాని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు పార్టీలో చిన్ని ఎవరు..? ఎంపీనా?, ఎమ్మెల్యేనా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు జరుగుతాయనే తాను సభలకు దూరంగా ఉంటున్నానని, యువగళం పాదయాత్రలోనూ అందుకే పాల్గొనలేదని నాని వివరించారు. తాను చంద్రబాబును పట్టించుకోవడం లేదని ప్రచారం చేస్తున్నారని.. కానీ తాను ఓపికగా పాటిస్తున్నానని ఆయన స్పష్టం చేశారు. చంద్రబాబు కోసం, టీడీపీ అధికారంలోకి రావడం కోసమే ఎన్నో అవమానాలు భరిస్తున్నానని కేశినేని నాని పేర్కొన్నారు.విజయవాడలో ఒక క్యారెక్టర్ లెస్ ఫెలో తనను చెప్పుతో కొడతానని ప్రెస్‌మీట్‌లో చెప్పాడని, పొలిట్ బ్యూరో సభ్యుడు ఒకరు గొట్టంగాడు అని వ్యాఖ్యానించారని నాని గుర్తుచేశారు. టీడీపీకి దక్కాల్సిన విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్‌ను అమ్ముడుపోయి చెడగొట్టారని ఆయన ఆరోపించారు. ఏడాదిగా ఈ కుంపటి రగులుతోందని, ఈ వ్యవహారానికి ఎక్కడో ఒక చోట ఫుల్ స్టాప్ పెట్టాలని కేశినేని పేర్కొన్నారు. తిరువూరు ఇన్‌ఛార్జీ శ్యామ్ దత్ రాజకీయాలకు పనికిరాడని, ఈ విషయాన్ని చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లానని ఆయన వెల్లడించారు. తిరువూరు సభ సక్సెస్ చేసే బాధ్యత తనదేనని, తనకు ఎవరూ చెప్పాల్సిన అవసరం లేదని ఎంపీ నాని స్పష్టం చేశారు.

# రాజన్న రాజ్య స్థాపనలో అన్న వదిలిన బాణం!

విజయవాడ :కాంగ్రెస్ మహా సముద్రంలో కలిసే ఏరులెన్నో..నదులెన్నో.. ఈ కథ ఈ నాటిది కాదు. తాజా కథల్లో అప్పటి సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి రాజకీయ చాతుర్యంతో ఏపీలో జనం కోసం పుట్టిన ప్రజారాజ్యంపార్టీ కాంగ్రెస్ కడలిలో కలసిపోయింది. తెంగాణలో రాజన్న స్థాపనే ధ్యేయంగా దివంగత వైఎస్ఆర్తనయ షర్మిల రెడ్డి ఇంటిలో జన్మించిన వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ కూడా.. కాంగ్రెస్ పార్టీలో విలీనమైన తరుణంలో%"% ఏపీ రాజకీయాల్లో ఓ సంచలనం, కలవరంసృష్టించిన వైఎస్ షర్మిల రాజకీయ ప్రస్థానం ఇది.

ఆమె.. ఓ అస్త్రం..

వైఎస్ షర్మిలా రెడ్డి. దివంగత మాజీ సీఎం రాజశేఖర్ రెడ్డి బిడ్డ. ప్రస్తుతంఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డికి సోదరి. వైఎస్ఆర్ టీపీ అధ్యక్షురాలు. ఎట్టకేలకు తన తండ్రి బాటలోనే నడిచారు. కాంగ్రెస్ పట్ల తన తండ్రి వాత్సల్యానికి తానే సాక్ష్యంగా కనిపించారు. ఓ రాజకీయ దురంధురుడి వైఎస్ రాజశేఖరరెడ్డి కూతురుగా.. ఓ అన్న వదిలి బాణంగా షర్మిల రెడ్డి రాజకీయ ప్రస్థానం ఇలా ఉంది. 2009 సెప్టెంబర్ 2న విమాన ప్రమాదంలో వైఎస్ రాజశేఖరరెడ్డి మరణించారు. ఆయన మరణాన్ని తట్టుకోలేక వందలాది మంది వైఎస్ఆర్ అభిమానులు చనిపోయారు. అభిమానుల కుటుంబాలు రోడ్డున పడ్డాయి. ఈ కుటుంబాలకు సంఘీభావంగా వైఎస్ఆర్ తనయుడు జగన్ మోహన్ రెడ్డి ఓదార్పు యాత్రను ప్రారంభించారు. ఇందుకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ససేమిరా అంది. అంతే జగన్ కాంగ్రెస్ నుంచి బయటక వచ్చారు. బిడ్డ వెంటే వైఎస్ఆర్ సతీమణి విజయలక్ష్మీ కూడా కాంగ్రెస్ నుంచి బయటికి వచ్చారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని స్థాపించారు. ఇక్కడి నుంచే జగన్ కు అష్ట కష్టాలు ప్రారంభమయ్యాయి. కాంగ్రెస్ నేతల పిటీషన్తో చర్లపల్లి జైలుకు వెళ్లక తప్పలేదు. అప్పుడే షర్మిలమ్మ తెరమీదకు వచ్చింది. అన్నను జైలు నుంచి రప్పించటమే కాదు,, ప్రజల్లో జగన్ కుటుంబ స్థానాన్ని సుస్థిరం చేశారు.

జగనన్న బాణంలా

అన్న కోసం షర్మిల కూడా 2020 వరకు కూడా వైఎస్ఆర్ కాంగ్రెస్ లో భాగంగానే పని చేశారు. జగన్ జైల్లో ఉన్నప్పుడు%"% పార్టీ కార్యక్రమాలను దగ్గరుండి చూశారు. అన్నను జనం మర్చిపోకుండా పాదయాత్రకు దిగారు. తన తండ్రి అందించిన పాదయాత్రకు సిద్ధపడింది. పులివెందులలో తండ్రి సమాధి నుంచి తన పాదయాత్రను ప్రారంభించింది. 2013 ఆగస్టు 4న ఈమె పాదయాత్ర ముగిసింది. 3112 కిలోమీటర్లు ఈ పాదయాత్ర జరిగింది. ఆ తరువాత జగన్ జైలు నుంచి వచ్చి తన పాదయాత్రను నిర్వహించారు. ఇక 2019 ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో షర్మిల%"% తన సోదరుడు వైఎస్ జగన్ స్థాపించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున విస్తృతంగా ప్రచారం చేశారు. అన్నకు వెన్నుదన్నుగా నిలవటమే కాదు,, అధికారంలోకి వచ్చే వరకూ వైపీపీలో కీలక పాత్ర పోషించారు.



వైఎస్ఆర్ బిడ్డలా

%వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి అనూహ్యంగా షర్మిలా దూరమయ్యారు. ఈ స్థితిలోనే తెలంగాణ వేదికగా వైఎస్ఆర్ తెలంగాణ పార్టీని షర్మిల ప్రకటించారు. కొత్త పార్టీ పెట్టిన ఏడాది తర్వాత ఆమె తల్లి వైఎస్ విజయమ్మ తన కుమారుడి పార్టీవైఎస్సార్సీపీకి రాజీనామా చేసి షర్మిల పార్టీకి మద్దతు ప్రకటించారు.ఇక షర్మిల తన రాజకీయ ప్రస్థానంలో కీలక నిర్ణయం తీసుకున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఆమె తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డి చేవెళ్ల నుంచి పాదయాత్ర జరిపి అధికారంలోకి వచ్చారు. అదే సెంటిమెంటుతో షర్మిల రెడ్డి కూడా 2021 అక్టోబర్ 20 న చేవెళ్ల నుంచి తన పాదయాత్రను ప్రారంభించారు. ఖమ్మం జిల్లా పాలేరు వరకూ కొనసాగించారు. ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించుకున్నారు. 3800 కిలో మీటర్లు పాదయాత్ర చేసిన మొదటి మహిళగా షర్మిల రికార్డు సృష్టించారు. తాజాగా జరిగిన తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతిచ్చి పోటీ నుంచి విరమించుకున్నారు.

వైవాహిక జీవితం..

షర్మిల మత ప్రచారకుడు అనిల్ కుమార్‌ను కుల, మతాంతర చేసుకున్నారు. అనిల్ కుమార్ హిందువు. కానీ, వైఎస్ఆర్ కుటుంబం క్రిస్టియన్ కావడంతో 1995లో షర్మిలను వివాహం చేసుకున్న తర్వాత క్రైస్తవ మతంలోకి మారారు. 1998లో అనిల్ మత ప్రచారకుడు అయ్యారు. అనిల్ కుమార్, షర్మిల దంపతులకు. రాజా రెడ్డి, అంజిలి రెడ్డి ఇద్దరు పిల్లలున్నారు. ఫిబ్రవరి 17న అట్లూరి ప్రియతో రాజారెడ్డి వివాహం జరగనుంది. ప్రియా చట్నీస్ ఫుడ్ చైన్ యజమాని అట్లూరి విజయ వెంకట ప్రసాద్ మనవరాలే ప్రియ. వైఎస్ రాజా రెడ్డి, ప్రియా అట్లూరి అమెరికాలో మాస్టర్స్ చదువుతున్న సమయంలో పరిచయమయ్యారు. వీరిది ప్రేమ, పెద్దలు కుదిర్చిన వివాహం కావడం విశేషం.

# మహారాష్ట్ర పెంచ్ టైగర్ రిజర్వులో కొత్త జాతుల మొక్కలు

నాగపూర్ : మహారాష్ట్రలోని పెండింగ్ టైగర్ రిజర్వులో గోల్ పహాడీ ఐల్యాండ్‌లో నిర్వహించిన సర్వేలో పోలీగొనమ్ జాతికి చెందిన కొత్త తెగల మొక్కలను కనుగొన్నారు. పెంచ్ టైగర్ రిజర్వులో దాదాపు ఏడాది పాటు నిర్వహించిన ఈ సర్వేలో 554 జాతులు, 117 కుటుంబాలకు చెందిన 863 కొత్త తెగల మొక్కలను కనుగొనడంపై టైగర్ రిజర్వు డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ప్రభునాథ్ శుక్లా ఉన్నారు. కొత్తగా కనుగొన్న మొక్కల తెగలకు "పోలీగొనమ్ చతుర్భుజనమ్" అని పేరు పెట్టినట్లు వివరించారు. ఇవి మూలికలుగా సర్వేయర్లలో ఒకరైన డాక్టర్ కె. చంద్రమోహన్ పేర్కొన్నారు. ప్రత్యేకంగా భారత్ లోనే కనిపించే ఆరు కొత్త తెగల మొక్కలను కూడా పెంచ్ రిజర్వులో కనుగొన్నామని చెప్పారు. ఆ ఆరు రకాలు ఏజెనెటా ఇండికా, బోయెర్‌హెవియా క్రిస్పా, హెబెనేరియా గిబ్‌సోనీ వార్ ఫోయిటిడా, ఇఫెజెనియా పల్లిడ, పెటలిడియం బార్లెరియోడిస్, బర్లేరియా గిబ్‌సోని గా శుక్లా ఒక ప్రకటనలో వివరించబడింది.సర్వేలో వివిధ రకాలైన వృక్షజాతులు కనిపించాయని, వాటిలో 294 మూలికలు, 157 సహజమైన వృక్షాలు, 131 ప్రాకే మొక్కలు, 131 గడ్డిమొక్కలు, 52 పొదలు, మిగిలిన రకాలు తోపులు, నాచు మొక్కలుగా పేర్కొనబడ్డాయి. పెంచ్ రిజర్వులో మైదానాలు విస్తారంగా ఉంచలేకపోయాయి గడ్డి తెగల మొక్కల్లో జీవవైవిధ్యం ఎక్కువగా కనిపించడం ఆసక్తి కలిగించిందని, వీటిలో ఎక్కువ శాతం పందిరి కింద ఉన్నాయని చెప్పారు. 46 తెగల మొక్కలు భారత్‌లోనే ఉంటాయని, మరో 32 తెగల మొక్కలు అరుదైనవని, వీటిలో ఆరు ప్రత్యేకంగా భారత ఉపఖండానికే పరిమితమని వివరించారు. సర్వేల నుండి లభించిన సమాచారం వృక్ష సంతతిని నియంత్రించడానికి, వాటి పర్యావరణంలో అనేక అలజడులు కలిగితే ఎలా ఇలాంటి సూచనలున్నాయి అని తెలుసుకోడానికి ముఖ్యంగా, పర్యావరణ పరిస్థితులను ఈ సర్వేలు ఉపయోగ పడతాయని సూచిస్తున్నాయి.



నాగపూర్ జిల్లాలో 1136 కొత్త తెగల మొక్కలు

1986లో నాగపూర్ జిల్లాలో నిర్వహించిన సర్వేలో 669 జాతులు, 142 కుటుంబాలకు చెందిన 1136 కొత్త తెగల మొక్కలు కనిపించాయి. దేశం మొత్తం మీద వృక్షజాతుల వైవిధ్యంలో 5.8 శాతం పెంపు రిజర్వు ఫారెస్ట్ కలిగి ఉండటం విశేషం. 45,000 వివిధ తెగల మొక్కలు ఉన్నాయి. ప్రపంచం మొత్తం మీద వృక్షసంతతిలో 15,000 పుష్పజాతుల మొక్కలతో పాటు మొత్తం 45,000 వివిధ తెగల మొక్కలతో దాదాపు 7 శాతం ఈ రిజర్వు ఫారెస్ట్‌లోనే ఉండటం అరుదైన విషయం.

# రాహుల్ గాంధీ యాత్ర పేరు మారింది



న్యూఢిల్లీ,కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ గతేడాది చేపట్టిన 'భారత్ జోడో యాత్ర' పార్టీ వర్గాల్లో కొత్త ఉత్సాహం రేకెత్తించింది. అదే ఊపులో కర్ణాటక, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి అధికారం హస్తగతం చేసుకోవడం కాంగ్రెస్ కు జాతీయ స్థాయిలో ఆత్మవిశ్వాసం అందించింది.ఈ నేపథ్యంలో, రాహుల్ గాంధీ మరోసారి జాతీయ యాత్రకు బయల్దేరనున్నారు. తొలుత ఈ యాత్రకు భారత్ న్యాయ్ యాత్ర అని నామకరణం చేశారు. అయితే, ఇప్పుడా యాత్ర పేరు మారింది. రాహుల్ చేపట్టే ఈ రెండో విడత యాత్రకు 'భారత్ జోడో న్యాయ్ యాత్ర'గా పేరు మార్చారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ వెల్లడించారు.ఇవాళ ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నేతృత్వంలో పార్టీ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ భేటీలోనే రాహుల్ గాంధీ యాత్ర పేరు మార్పు నిర్ణయం తీసుకున్నారని జైరాం రమేశ్ తెలిపారు. 'భారత్ జోడో న్యాయ్' యాత్ర జనవరి 14న ప్రారంభమవుతుందని, మార్చి 30న ముగుస్తుందని వివరించారు.ఇందులో భాగంగా రాహుల్ గాంధీ 6,713 కిలోమీటర్లు యాత్ర చేస్తారు. 'భారత్ జోడో న్యాయ్ యాత్ర' 66 రోజులు కొనసాగనుంది. 15 రాష్ట్రాల్లో 100 లోక్ సభ స్థానాల పరిధిలో ఈ యాత్ర జరగనుంది. మణిపూర్ రాజధాని ఇంఫాల్ నుంచి మొదలై మహారాష్ట్రలో ముగియనుంది.

# కేసీఆర్ తో జగన్ భేటీ.. మరి రేవంత్ తో ఎప్పుడో?





హైదరాబాద్,తెలుగు రాజకీయాలు లోక్ సభ, ఏపీ అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడే కొద్దీ ముదురుతున్నాయి. అటు ఏపీలో ఏడాది వేళ అధికార వైసీపీ, ప్రతిపక్ష టీడీపీ తమ కార్యకలాపాలను ముమ్మరం చేశాయి. ఇక గత రెండు ఎన్నికల్లో అసెంబ్లీలో బోణీ కొట్టలేకపోయిన కాంగ్రెస్.. వైఎస్సార్టీపీని విలీనం చేసుకుని ఆ పార్టీ అధినేత వైఎస్ షర్మిలను ఏపీ రాజకీయాల్లోకి దింపిన ఈసారైనా పరువు నిలుపుకోవాలని చూస్తోంది. ఈ పరిణామాల మధ్య.. ఏపీ సీఎం వైఎస్ జగన్ అనూహ్యంగా గురువారం తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ ను కలిశారు.

మర్యాదపూర్వకమే అయినా..

కేసీఆర్ డిసెంబరు 3న వెలువడిన తెలంగాణ ఎన్నికల ఫలితాల అనంతరం ఫాంహౌస్ కు వెళ్లి అక్కడ కిందపడి తుంటి గాయపడిన సంగతి తెలిసిందే. శస్త్రచికిత్స అనంతరం ఆయన హైదరాబాద్ నందినగర్ ఇంట్లో కోలుకుంటున్నారు. దీనికిముందు ఆయన సోమాజిగూడ యశోద ఆసుపత్రిలో ఉండగా పరామర్శల తాకిడి ఏర్పాటు. ఓ దశలో తనను చూసేందుకు ఎవరూ రావొద్దని. డిశ్చార్జి అనంతరం కూడా ఆయన ఎవరినీ కలవడానికి మొగ్గు చూపడం లేదు. నందినగర్ లోని ఇంట్లో ఉంటున్న కేసీఆర్ ను కొద్దిమంది నాయకులు మాత్రమే కలిసినట్లు సమాచారం.

జగన్ వచ్చారు.. చూశారు..

అనూహ్యంగా ఏపీ సీఎం వైఎస్ జగన్ గురువారం కేసీఆర్ ను పరామర్శించారు. గత ఎన్నికల సమయంలో జగన్ కు కేసీఆర్ సహకారం అందించారని అందరూ అంటుంటారు. జగన్ సీఎం అయ్యాక కూడా తెలంగాణ సీఎంగా ఉన్న కేసీఆర్ తో సమన్వయంతో కదిలారు. కాగా, ఎన్నికల అనంతరం కేసీఆర్ అనూహ్యంగా గాయపడి విశ్రాంతి తీసుకుంటుండగా.. జగన్ పరామర్శకు రావడంతో. వీరిద్దరూ గంట సేపు మాట్లాడుకున్నారని సమాచారం.

మరి రేవంత్ తో భేటీ ఎప్పుడు?

ఇటీవలి ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ అనంతరం సీఎంగా రేవంత్ రెడ్డి గెలుపు బాధ్యతలు. ఆ సమయంలో జగన్.. రేవంత్ కు శుభాకాంక్షలు తెలిపినట్లు కూడా మీడియాలో రాలేదు. కాగా, తెలుగు రాష్ట్రాల సీఎంలు ఇప్పటివరకు మర్యాదపూర్వకంగా కూడా మాట్లాడుకున్నట్లు బయటకు రాలేదు. ఇలాంటి సమయంలో రేవంత్ రెడ్డి, జగన్ మధ్య మర్యాద వరకు భేటీ కూడా జరగలేదు.

అసలు అవకాశం ఉంటుందా.?

రేవంత్ –జగన్ మధ్య భేటీకి అసలు అవకాశం ఉంటుందా? అంటే చెప్పలేని పరిస్థితి. రెండు భిన్న పార్టీలకు నిర్వహిస్తున్న వీరి మధ్య రాజకీయంగానే కాకుండా వ్యక్తిగతంగానూ సత్సంబంధాలు లేవు. ఇక మరో నాలుగు నెలల్లో ఏపీలో ఎన్నికలు జరుగుతున్నాయి. అందులో జగన్ మరోసారి గెలిస్తే రేవంత్ తో భేటీకి అవకాశం ఉంటుంది. అలాకాకుండా జగన్ పరాజయం పాలైతే ఆ ప్రశ్నే రాదు. అందులోనూ జగన్ మళ్లీ గెలిస్తే వచ్చే నాలుగున్నరేళ్లలో ఒక్కసారైనా రేవంత్ తో భేటీ అయ్యే సందర్భం కచ్చితంగా వస్తుంది.

## వ్యతిరేక పార్టీలో ఎవరు చేరినా విపక్షమే

చిత్తూరు,కాంగ్రెస్ పార్టీలో ఎవరు ఉన్నా.. జగన్మోహన్ రెడ్డికి వ్యతిరేకంగా ఎవరు పనిచేసినా తాము ప్రతిపక్షంగానే చూస్తామని ఏపీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరినంత మాత్రాన రాజకీయాల్లో తమ కాళ్లు తామే నరుక్కుంటామా? అని ప్రశ్నించారు. ఆమె కాంగ్రెస్‌లో చేరడంతోనే తమకు వ్యతిరేక పార్టీలో ఉన్నటుగానే గుర్తిస్తామని అన్నారు. వైఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరిన నేపథ్యంలో ఏపీ మంత్రి పెద్దిరెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కుటుంబాలను చీల్చి రాజకీయాలు చేసే నైజం సోనియాగాంధీది, చంద్రబాబుదన్నారు. అందుకే ఆనాడు ఇద్దరూ కలిసి జగన్‌ను జైలుకు పంపించారు. కుటుంబాల్ని కాదు మనుషులను చీల్చి రాజకీయాలు చేసిన ఆశ్చర్యపోవాల్సిన పనిలేదు. రాజకీయాల్లో ఎన్నో మార్పులు చేర్పులు జరుగుతూ ఉంటాయి. పద్ధతి ప్రకారం రాజకీయాలు నడిపిన వ్యక్తులం. ఆ పద్ధతి ప్రకారమే జగన్‌తోనే ఉంటాం. మంచి జరిగినా.. చెడు జరిగినా జగన్ వెంట ఉంటాం. జగనే మా నాయకుడు ఆయనతోనే కలిసి పని చేస్తాం. తిరిగి జగన్ సీఎం అధికారంలోకి వచ్చేందుకు తామంతా కృషి చేస్తాం అని పెద్దిరెడ్డి పేర్కొన్నారు. పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు ఒకసారి ఆత్మవిమర్శ చేసుకోవాలని పెద్ది రెడ్డి అన్నారు. రెచ్చగొట్టే విధంగా ఆయన మాట్లాడడం మంచిది కాదన్నారు. ఒక జడ్పీటీసీగా ఓడిపోయిన ఆయన్ని ఎమ్మెల్యేగా ఎలా చేశామన్నది గుర్తించాలని పెద్దిరెడ్డి అన్నారు.

# కోడిపందాలను అడ్డుకోవడం సాధ్యమేనా

ఏలూరు,సంక్రాంతి పండుగకు సమయం దగ్గర పడుతోంది. మరో పదిరోజులే ఉంది. ఈలోగా ఎన్నికల వేడి కూడా రాజుకుంటోంది. అయితే ఆంధ్రాలో సంక్రాంతి అంటే సందడే వేరు. కోడిపందాల జోరు ఏటా తగ్గడం లేదు. సరదాల పేరిట నిర్వహించే కోడి పందేలు, ఇతర జూదాలకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు ఫలించడం లేదు. పందెం కోళ్లను పెంచే ఫారాలు, వాటికి కత్తులు కట్టే వారిపైనా పోలీసులు నిఘా పెడుతున్నా..ఏటా జోఉ పెరుగుతందే తప్ప తగ్గడం లేదు. గతంలో మండల స్థాయి కమిటీలు కోడి పందేలు ఎక్కువగా జరిగే గ్రామాల్లో అవగాహన కల్పించడానికి సమావేశాలు ఏర్పాటు చేసినా ఫలించలేదు. పందేలకు అనుకూలంగా ఉన్న అధికారపార్టీకి చెందిన కొందరు ప్రజా ప్రతినిధుల ద్వారా నిర్వాహకులు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నారు. కేవలం మూడు రోజులు అనుమతులిస్తే కత్తి కట్టకుండా డింకీ పందేలు నిర్వహిస్తామని వారు చెబుతున్నట్లు తెలుస్తోంది.ముందస్తు చర్యగా పోలీస్, రెవెన్యూ, పశు సంవర్ధక శాఖ, ఎన్‌జిఒ ప్రతినిధులు, ఇతర అధికారులు ఏటా ప్రయత్నిస్తూనే ఉన్నారు. చట్టాలను అనుసరించి ఏర్పాటైన మండల స్థాయి కమిటీలే కోడి పందేలు జరగక్కుండా చూడాల్సి ఉంది. నిబంధనలు ఉల్లంఘించి కోడి పందేలు నిర్వహించే వారు, వాటిని ప్రోత్సహించే వారిపైనా చర్యలు తీసుకోవడానికి అధికారులు సిద్ధమవుతున్నారు. కోడి పందేలకు ప్రసిద్ధి చెందిన ఉభయ గోదావరి జిల్లాలు సహా అన్ని జిల్లాలపైనా దృష్టి కేంద్రీకరించమని ఏటా పోలీసులకు ఆదేశాలు జారీ చేస్తుంటారు. గతంలో పందేలు నిర్వహించిన వారిని పండుగకు ముందు రోజుల్లోనే బైండోవర్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాలను అతిక్రమించి పందేలను నిర్వహిస్తే రౌడీషీట్ ఓపెన్ చేస్తామని, కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరిస్తున్నారు. అయినా బరులు తప్పవని ప్రజలు కూడా అంటున్నారు. ఈ యేడు ఎన్నికల సంవత్సరం కావడంతో చూసీచూడనట్లుగా ఉండడం ఖాయమన్న అభిప్రాయంలో ప్రజలు ఉన్నారు. గోదావరి జిల్లాల బాట పట్టిన పందెంరాయుళ్లు ఇప్పుడు కృష్ణా,గుంటూరు జిల్లాల్లోనూ సై అంటున్నారు. పల్నాడును ఆనుకుని ఉన్న జిల్లాలోని అనేక ప్రాంతాల్లో పందాలకు పెట్టింది పేరు. గ్రామాల్లో రెండు వర్గాలు పోటాపోటీగా బరులు ఏర్పాటు చేస్తున్నారు. కృష్ణా జిల్లాలో ప్రధానంగా నూజివీడు, పెనమలూరు, గన్నవరం, గుడివాడ, కైకలూరు, పామర్రు, తిరువూరు నియోజకవర్గాల్లో ఎక్కువగా జరుగనున్నాయి. గుంటూరు జిల్లాలో తెనాలి, రేపల్లె, బాపట్ల ప్రాంతాల్లో ఉన్న లంకల్లో ఐదారు బరులను సిద్ధం చేస్తున్నారు. ఇక్కడికి పోలీసులు చేరుకోవటం కూడా కష్టమేనని తెలుస్తోంది. ఇప్పటికే రాష్ట్రంలోని పందెపురాయుళ్లు, బెట్టింగ్ నిర్వాహకులకు ఇక్కడకు చేరుకోవటానికి రోడ్డు మ్యాప్ కూడా సిద్ధంచేసి వారికి అందజేసినట్లు తెలుస్తోంది. ఏటా నూజివీడు మామిడి తోటల్లో బరులు ఏర్పాటు చేస్తుంటారు. ఉయ్యూరు మండలం గండిగుంట, బోళ్లపాడులో గత ఏడాది జరిగాయి. ఈడుపుగల్లు, కాసరనేనిపాలెం తదితర గ్రామాల్లో జరుగనున్నాయి. పమిడిముక్కల, వీరంకిలాకు, మంటాడ, హనుమంతపాలెం గ్రామాల్లోనూ జరుగనున్నాయని తెలిసింది. ఇబ్రహీంపట్నం సమీంపలోనూ భారీగా ఏర్పాటు చేస్తున్నారు. పలు గ్రామాల్లో వినోద కార్యక్రమాలు, మందు, విందు ఏర్పాట్లు చేయాలని నిర్ణయించారు. గుంటూరు అర్బన్ జిల్లాలో నల్లపాడు, తాడేపల్లి పోలీసులు కొన్ని కోళ్లు, కత్తులు స్వాధీనం చేసుకోవటంవతోనే సరిపుచ్చాయి. కొన్ని స్టేషన్ల అధికారులు గతంలో ఎవరైతే ఆ ఆటలు నిర్వహించి కేసుల్లో ఇరుక్కున్నారో వారిని తీసుకొచ్చి బైండోవర్ చేసుకునే కార్యక్రమాలకు పరిమితమవుతున్నారు. కోర్టు ఆదేశాలు అమలు చేయకుంటే మొట్టికాయ తినాలనే భయం, ప్రజాప్రతినిధుల మాటను పట్టించుకోకుంటే ఒత్తిళ్లు ఎదుర్కోవాలని పోలీసులు లోలోన మదనపడుతున్నారు. లంకల్లో ఆడించటానికి అవసరమైన బరులు సిద్ధం చేసే బాధ్యతను అనుయాయులకు అప్పగించినట్లు తెలుస్తోంది.



Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com